101892

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 3 | హైద్రాబాద్ 3-1-63 గురువారం | 4 పేజీలు 7 నయాపైసలు

రక్షణనిధికి యిప్పటికి దాదాపు రూ. 27 కోట్లు జమ

న్యూఢిల్లీ, జనవరి 2

ఇవాళ లెక్కలు ముగించే సమయానికి న్యూఢిల్లీలోని జాతీయ రక్షణనిధి కేంద్ర శాఖలో నేటివరకు జమవడ్డ మొత్తము సొమ్ము రూ. 26.92 కోట్లు. బ్రిటన్ నుంచి అందిన రూ. 22 లక్షల విరాళాలు, యితర దేశాలనుంచి అందిన రూ-25 లక్షల విరాళాలుకూడా ఇందులో చేరి ఉన్నాయి. ఇదికాక యింతవరకూ 9,90,240 గ్రాములు లేదా సుమారు 79,780 తులాల బరువుగల బంగారము, రంగారు ఆభరణాలు విరాళముగా అందినట్లు వెల్లడించబడినది.

షోంబేతో ఇక సంప్రదింపులు అనవసరం

న్యూయార్క్, జన 2 : కటాంగా సమస్యపై మళ్ళీ ఏవో సంప్రదింపులు ప్రారంభింప జేయాలని ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ భావించడంలేదనీ సంప్రదింపుల స్థానే యిదాటి పోయిందనీ అయినా మునుపటి అనుభవాల్నిబట్టి షోంబేతో యుద్ధవిరమణ ఒప్పందాలు చేసుకొని లాభంలేదనీ సమితి ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు. భారత సైనికాధికారి బ్రిగేడియర్ ఇంద్రజిత్ రిఖ్యే (42) ను విన్నటి నుండి ఉథాంట్ సైనిక సంప్రదాయగా నియమిస్తూ అధికార ప్రకటన వెల్వడింది. కటాంగాలోని లాకపోకలను ఎలిజబెత్‌విల్ లో ఆఫీసు పర్యాటు ద్వారా కేంద్ర కాంగో ప్రభుత్వం స్వాధీనపరుచుకున్నది

ఆశియాసరస్సును కలచివేస్తున్న పెనుమొసలి ఎర్రచైనా

ఇండియా - బ్రిటన్ స్నేహ సంబంధాలు

చైనాదురాక్రమణతర్వాత మరింతగాబలపడినవని శ్రీ చాగ్లా వివరణ

బొంబాయి, జనవరి 2

చైనా-భారత సరిహద్దులలో దురాక్రమణ జరిపిన తర్వాత బ్రిటన్ భారత దేశాల స్నేహ సంబంధాలు మరింతగా బలపడినవని బ్రిటన్‌లోనిభారత హైకమీషనర్ ఎం. సి. చాగ్లా ఇక్కడ తెలిపారు.

పూర్వం ఇండియా బ్రిటన్‌ల మధ్య యేమైనాఅభిప్రాయభేదాలుంటేఉండవచ్చు కాని ఇప్పుడవి పూర్తిగా సమసిపోయినవి అని చాగ్లా అన్నారు.

భారతదేశం చైనా దాడి జరిగిందని వినగానే బ్రిటన్‌లోనిఅన్నివర్గాల వారు భారతదేశానికి సహాయపడటానికి ముందుకు వచ్చారని ఇప్పుడు చైనా ఏక పక్షంగా యుద్ధ విరమణను అమలు జరిపింది కావున భారత సైన్యాన్ని ఎట్టి దురాక్రమణ చైనా యెదుర్కొనేలా ఆయత్తంచేయాలని బ్రిటన్ అభిలషిస్తున్నదనిసూచించారు. భారత సైన్యానికి ఆధునిక ఆయుధసామాగ్రిని సమకూర్చి రక్షణవ్యవస్థను బాగా బలపరచవలసిఉన్నది. ఈ అవసరాన్ని బ్రిటన్ గుర్తించింది. దీర్ఘకాల ప్రాతిపదికపై భారతదేశం తన సైనిక శక్తిని పెంపొందించుకోదలుస్తున్నందున బ్రిటన్ ప్రభుత్వం భారత అవసరాల పరిశీలించడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని ఇంతకు పూర్వం పంపినది. భారత దేశానికి పెద్ద ఫాయాలో ఆయుధ సామాగ్రి సహాయం కావాలని బ్రిటన్ తెలుసుకున్నది. బ్రిటన్ తన ఆర్థిక శాంతియ ప్రణాళికలో తగుల్కొని ఉన్నా ఇండియాకు సర్వవిధాలా తోడ్పడదలుస్తున్నది. చాగ్లా భారత ప్రభుత్వ తటస్థవిధానాన్ని బలపరచారు. ఇండియా తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నందువలనే చైనాతోజరిగిన యుద్ధాన్ని స్థానికంగానే పరిమితము చేయగలిగిందని లేకుంటే ఈ యుద్ధమే ప్రపంచ యుద్ధంగా పరిణమించే అవకాశం ఉండెనని బ్రిటన్ గ్రహించినదని వీరు చెప్పారు.

రెండు లక్షల టన్నుల బియ్యం సేకరణ

వ్యవసాయ మంత్రి బలరామిరెడ్డి ప్రకటన

మద్రాసు, జనవరి 2

కేంద్రం నిలువ చేయదలచిన రెండు వందల లక్షల టన్నుల బియ్యానికిగాను ఆంధ్రప్రదేశ్ రెండు లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించుటకు పూనుకుంటుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి ఎ. బలరామిరెడ్డి తెలిపారు.

హైదరాబాద్ నుండి చిత్తూరు వెళ్ళుతూ శ్రీ బలరామిరెడ్డి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆహార ధాన్యాల విషయంలో స్వయంపోషకత సాధించగలదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల కొరత తీరగలదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల కొరత తీరగలదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల కొరత తీరగలదని ఆయన అన్నారు.

అనంతపూర్ జిల్లా కలెక్టర్ ఎం.ఎం. హక్ జిల్లా పర్యటన సందర్భంగా వచ్చిన గవర్నర్ శ్రీనగేశ్‌కు 2.28 లక్షల విలువగలచెక్కును రక్షణ నిధినిమిత్తం సమర్పించినప్పటిచిత్రం.

కమ్యూనిజం నిరోధానికి హిందూమత ప్రచారం

అవశ్యకమని శ్రీ దేశ్‌పాండే అభిప్రాయం

కలకత్తా, జనవరి 2

క్రైస్తవమతము మరియు ఇస్లాము మతాంతరాలనే హిందూ మతాన్ని గూడా సక్రమముగా వినియోగించుకొనేట్టయితే అది కమ్యూనిజాన్ని నిరోధించుటకు ఉపయోగపడగలదని అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షులు శ్రీ వి. జి. దేశ్‌పాండే ఎం. పి. తెలిపారు.

హిందూమహాసభ యొక్క ప్రస్తుత సమావేశాలు పీడ్కోలు ప్రసంగములో శ్రీ దేశ్‌పాండే హిందూ మత తత్వాన్ని బాగా ప్రచారం చేయాలని సూచించారు. ఆవిధముగానే పెట్టయితే కమ్యూనిజము వ్యాప్తిని సులభముగా అరికట్టవచ్చని అభిప్రాయపడినారు వీరు.

సరిహద్దు రాష్ట్రాలకు ఎ-ఐ-సి-సి-ప్రతినిధులు

న్యూఢిల్లీ, జనవరి 2

అంతరపరిస్థితిలో కాంగ్రెస్ సంస్థ ప్రత్యేకకార్యక్రమాలను చేపట్టి నిర్వహించడానికిగాను 8 సరిహద్దు రాష్ట్రాలకు ఎ. ఐ. సి. సి. ఈ దిగువ 10 మంది ప్రతినిధులను నియమించినది.

సాదిక్ అలి (హిమాచల్ ప్రదేశ్), అమర్‌నాథ్ విద్యాలంకార్ (పంజాబు), సతీశ్‌చంద్ర, కె. పి. వర్మ (యు.పి). జోధా మహారాజా (బిహార్); శారదాముఖర్జీ(పశ్చిమ బెంగాలు), మాణిక్యలాల్ వర్మ(అస్సాం), జి. రాజగోపాలన్, కృష్ణ(రాజస్థాన్), బాబూ భాయిపటేల్ (గుజరాత్).

శ్రీ బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతనగల ఎ.ఐ.సి.సి. అంతర వ్యవహారాల ప్రత్యేక ఉపసంఘానికి వీరు సహాయకులుగా పనిచేస్తారు

రహస్యంగానే పెకింగ్ చర్చల నిర్వహణ

వివాదం శాంతియుత పరిష్కారానికి శక్తి వంచనలేని కృషి: డా॥ సుబాంద్రియో ప్రకటన

పెకింగ్, జనవరి 2

చైనా ప్రధాని చౌఎన్‌లై విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీలతో సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో జరుపుతున్న చర్చల్లో పాల్గొనడానికి ఇండోనీషియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియో నేడిక్కడికి చేరాడు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదముపై కొలంబో ప్రతిపాదనలను గురించి శ్రీమతి సిరిమావో యిక్కడ మూడుదినాలుగా సంప్రదింపులు సాగిస్తున్నారు.

విమానాశ్రయంలో డా॥ సుబాంద్రియో ఇంగ్లీషులో ప్రసంగిస్తూ తాను ఇండోనీషియా అధ్యక్షుని ప్రత్యేక రాయబారిగా వచ్చానని వివాదము శాంతియుతముగా పరిష్కారమయ్యేందుకు తానూ శ్రీమతి సిరిమావో తమ శక్తివంచనలేకుండా కృషిచేస్తామనీ అన్నారు. కొలంబో సమావేశములో పాల్గొన్న రాజ్యాలన్నీ ఇండియాకు, చైనాకూ స్నేహ రాజ్యాలే కాబట్టి ఒక పరిష్కార విధానాన్ని నిర్ణయించడం తేలికైన పనికాదనీ రహస్యంగా ఉంచబడుతున్న తుది ప్రతిపాదనలుమాత్రము అన్నిరాజ్యాలవారూ అంగీకరించినవేననీ సుబాంద్రియో అన్నాడు

డా॥ సుబాంద్రియో సైనిక గౌరవాలతో స్వాగతమివ్వబడింది.

శ్రీమతి బండారినాయకే శనివారము బయలుదేరి నాల్గుదినాలు చైనా రష్యాల్లో పర్యటిస్తుంది. అదివారమునుండి డా॥ సుబాంద్రియో కూడా పర్యటిస్తాడట. చైనా వాయకులతో శ్రీమతి సిరిమావో చర్చల అంశాలన్నీ అతిరహస్యముగానే ఉంచబడుతున్నాయి.

రాష్ట్ర పంచాయతీల మండలి యేర్పాటు

తొలి అధ్యక్షులుగా శ్రీ కె. వెంగళరావు

హైదరాబాదు, జనవరి 2

రాష్ట్ర పంచాయతీల మండలి అధ్యక్షపదవికి నియామక అధ్యక్షుని యేర్పాటు చేయటము జరుగుతుంది. మండలి ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి పదవులకు యెన్నికలు జరుగుతాయి. పంచాయతీల మండలి కార్యవర్గము 1963 జనవరి 1వ తేదీ నుంచి 3 సంవత్సరాలపాటు అధికారములో ఉంటుంది. రాష్ట్ర పంచాయతీల మండలిలో 20 మంది సభ్యులు ఓటరు. రాష్ట్రములోని ప్రతిజిల్లా సంఘము నుంచి లోగడ యెన్నికయిన ప్రతినిధి దీనిలో సభ్యత్వముకలిగి ఉంటాడు ఈ క్రింది వారు రాష్ట్ర పంచాయతీల మండలి సభ్యులుగా ఆయా జిల్లా సంఘాలనుంచి యెన్నికయినారు. వారి పేర్లు యివి: శ్రీయుతులు కె. వెంగళరావు ఎం ఎల్. ఏ అల్లూరి బాపిరాజు ఎమ్. ఎల్. ఏ. మదూరి సుబ్బారెడ్డి ఎం. ఎల్. సి- (కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షులు) చుండి జగన్నాథం, శ్రీమతి మాని ండ సూర్యావతి ఎం. ఎల్. సి, శ్రీమతి కమలాదేవి చౌదరి, శ్రీ కె. రఘోత్తమరెడ్డి, శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ ఎం. ఎల్. ఏ, శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి ఎం. ఎల్. ఏ, కె. పున్నయ్య ఎం. ఎల్. ఏ.

శ్రీ కె. వెంగళరావు రాష్ట్ర పంచాయతీల మండలి తొలి అధ్యక్షులుగా యేర్పాటయ్యారు.

ఉపసంఘం ఏర్పాటు

ఈ పంచాయతీ మండలి ప్రథమ సమావేశము నేడు జరిగి శ్రీ వెంగళరావు అధ్యక్షుడుగా శ్రీయుతులు పరోత్తమరెడ్డి. రమణారెడ్డి, శ్రీ రామమూర్తి సభ్యులుగా మండలి వ్యవహారాల నిర్వహణకు ఉపసంఘము యేర్పాటయినది. పంచాయత్ శాఖ నిర్వహింపకర్తయించిన పంచాయత్ మానవశక్తికు సంపాదకవర్గాన్ని యీ ఉపసంఘము నియమిస్తుంది. మండలి కేంద్ర కార్యాలయమువిజయవాడవంటి కేంద్రస్థానములోఉండాలని గ్రామ వాలంటీర్ దళము, రక్షణ కార్మిక బ్యాంకు వధశాల యావత్తు సార్వత్రికము తెలుగులో ముద్రించాలని కార్యవర్గ సభ్యులు అభిప్రాయమివ్వారు.

యక్ష, అతం మంత్రిమండలి సభ్యులు ఉత్కళ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ ఏ. పారిజా తదితరులు స్వాగతం చెప్పారు.

పంచాయత్ సంస్థలపై ప్రజల శ్రద్ధ తగ్గరాదు

వీనిని సక్రమంగా సమర్థంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, జనవరి 2

పంచాయత్‌రాజ్ వ్యవస్థను సమర్థముగా, సక్రమముగా నిర్వహించడములో ప్రజలకు ఆసక్తి తగ్గినచో ప్రజాస్వామిక వికేంద్రీకరణ స్కీముకు భంగము వాటిల్లగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు తెలిపారు.

రాష్ట్రపంచాయత్‌లమండలి కార్యవర్గ తొలిసమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పంచాయత్ రాజ్ వ్యవస్థలో ఒకే విధమయిన మందకొడితనము వ్యాపించిందన్నారు. మూడు సంవత్సరాలక్రితం పంచాయత్‌లుఏర్పరచినప్పుడు చూపించినంతగా ప్రజలు ఇప్పుడు వాని పట్ల ఉత్సాహాన్ని, శ్రద్ధను చూపించడం లేదన్నారు. రాష్ట్రపు సామాజిక అభివృద్ధి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలనందేమము గ్రామ పంచాయతీల పైనవే ఆధారపడిఉన్నదని ముఖ్యమంత్రి వివరించారు.

ముఖ్యమంత్రి పంచాయతీలు దేశ రక్షణకృషికి తోడ్పడాలని గ్రామ వాలంటీర్ దళాల ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించడానికి గ్రామపంచాయత్‌లు సాధనాలుగా తోడ్పడాలని గూడా వీరు సూచించారు.

ప్లానింగ్ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రసంగిస్తూ ఈ ఫేజర్ పంచాయత్‌రాజ్ వ్యవస్థలో ఉత్సాహాన్ని పుట్టించగలవన్నారు. రాష్ట్ర పంచాయత్ వ్యవస్థల మండలిచేసే సూచనలను ప్రభుత్వంపరిశీలించి వాని ఆర్థిక వనరుల బాగుపరచి అవి సమర్థముగా నిర్వహింపబడేలా తోడ్పడుతుందని వీరు అన్నారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పంచాయత్ సంస్థలు నిర్వహించవలసిన ప్రధాన పాత్రి యేమిటో వివరించారు.

భువనేశ్వర్‌కు రాష్ట్రపతి రాక

భువనేశ్వర్, జన 2

ఒక రోజు మజాంపై రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేటిఉదయంఇక్కడికి విమానంలో వచ్చారు. ఈ సాయంత్రము ఆయన ఉత్కళ విశ్వవిద్యాలయ 19 వ వార్షిక స్నాతకోత్సవములో ప్రసంగించారు. వారి విహార్ వద్ద యూనివర్సిటీ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు కూడా. రాష్ట్రపతికి ఒరిస్సా గవర్నర్ డా॥ ఎ.ఎన్. ఖోస్లా, ముఖ్యమంత్రి పట్నాయక్, ఆరుగురు మంత్రిమండలి సభ్యులు ఉత్కళ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ ఏ. పారిజా తదితరులు స్వాగతం చెప్పారు.

తనసంస్కృతికి, ప్రతిష్ఠకే ఎసరుతెచ్చుకున్న చైనాఆత్మద్రోహచర్యపైప్రధాని నెహ్రూవివరణ

సిక్కు సాహసానికి ప్రశంస: యుద్ధం ముగిసిందనుకోవద్దని హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 2

ఆశియా పరస్సులో చిన్నచిన్న చేపల్ని భక్షించడానికి విచ్చలవిడిగా విహరిస్తున్న పెనుమొసలిగా ఎర్రచైనాను నేడు ప్రధానినెహ్రూ అభివర్ణించారు. విశ్వవిఖ్యాత మయిన చైనా సంస్కృతిని ప్రస్తుత చైనా ప్రభుత్వము ధ్వంసం చేస్తున్నదనీ భారతదేశంపై దండయాత్రచేసి భారత ప్రతిష్ఠకు సంస్కృతికి తెచ్చిన హానికన్న తన సంస్కృతికి ప్రతిష్ఠకే ఎసరుపెట్టుకున్నదనీ ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

భారతజాతి గొప్ప సంప్రదాయము క్లిష్టతల నెదుర్కొనే శక్తిగల జాతిఅని మరువరాదు, శత్రువు నెదిర్చడమే కాదు విజయాన్ని మనమే సాధిస్తామని శ్రీ నెహ్రూ విశ్వాసము ప్రకటించారు.

పేడాయన గురుగోవిందసింగ్ జయంతి సందర్భముగా సిక్కుల సమావేశములో ప్రసంగిస్తూ సిక్కుల ధైర్యసాహసాల్ని యుద్ధనిపుణతను ప్రశంసించి ప్రస్తుతయుద్ధవిరమణకుసైతం యుద్ధము ముగిసిపోయిన దనుకోరాదన్నారు.

వివాదపరిష్కారానికి కొన్ని దేశాలు కావిస్తున్న ప్రయత్నాలు చూసి మనము దేశరక్షణ కృషిని మాత్రము సడలించుకోరాదనీ ఇక ఎన్నడూ మనముఅప్రమత్తతను వదలరాదనీ ప్రధాని హెచ్చరించారు.

రక్షణకృషికి నేడు ప్రాధాన్యము యివ్వబడుతున్నప్పటికీ ప్రజాస్వామ్యమైన దేశ పారిశ్రామిక ప్రగతియే రక్షణ శక్తికు ప్రాతిపదిక కావాలని శ్రీ నెహ్రూ అన్నారు. స్వాతంత్ర్యానంతరము ఇటువంటి ప్రమాదాన్ని మనము ఎదుర్కొడం ఇదే తొలిసారి. జాతియావత్తు ఒక్కటిగా నిలిచి మన అంతరికశక్తిని నిరూపించిందన్నారు.

అహింసద్వారా స్వాతంత్ర్యము సంపాదించుకొని ప్రపంచానికి మూతన మార్గము చూపిన భారతదేశం పాశవిక శక్తిముందుకూడా అహింసను పాటించబోదన్నారు. సహజీవనాన్ని వ్యతిరేకిస్తున్న ఏకైకదేశము చైనా అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ధైర్యసాహసాలతో సైనికులు యుద్ధరంగములో పోరాడుతుంటే పాంతిక శాస్త్రీయ విజ్ఞానముచూసి నివిధియన్లు తమ తమ రంగాల్లో శాస్త్రసైనికులుగా భావించుకొని కృషి చేయాలన్నారు.

చైనా ప్రధాని చౌఎన్‌లై డిసెంబరు 30 న భారత ప్రభుత్వ ప్రతిపాదనను నిరాకరిస్తూ ప్రకటన చేశారు వీరు నేడిక్కడ వెల్లడించబడింది.

ఇండియా-పాకిస్తాన్ విభేదాల పరిష్కారం

భారత ఉపఖండంలో శాంతికి అవసరమని రాయబారి గాల్‌బ్రెత్ వివరణ

మద్రాస్, జన 2

తమతగాదాలలోఇండియా-పాకిస్తాన్‌లు అమెరికా ఇచ్చే సహాయాన్ని వినియోగించుకొంటే అమెరికా ప్రజలు అందుకు హర్షింపబోరని భారత దేశంలోని యు. ఎస్. రాయబారి జె. కె. గాల్‌బ్రెత్ అన్నారు.

అమెరికా సహాయము ఇవ్వకూడదని అనడానికి అట్టి పరిస్థితి తోడ్పడగలదని గాల్‌బ్రెత్ చెప్పారు.

ఇండియా - పాకిస్తాన్‌లు రెండూ యు. యస్. నుండి లభించే సహాయము చైనా దురాక్రమణపీడను తొలగించుకోవడానికేనని గ్రహించాలని వీరు కోరారు.

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్యగల వివాదాలేమిటో, వారిని పరిష్కరించడానికి యు నైటెడ్ స్టేట్సు పూనుకోవడములేదని ఈదేశాలు తమ విభేదాల పరిష్కరించుకొని సామరస్య పూర్వకముగా ఉండాలని మాత్రమే యునైటెడ్ స్టేట్సు శాంతిస్తున్నదని గాల్‌బ్రెత్ వివరించారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై భారతదేశముపై యు. ఎస్. ప్రభుత్వము ఒత్తిడి చేస్తున్నదా? అన్న ప్రశ్నకు అది తమ ప్రభుత్వ విధానం కాదని తమ సహాయానికి ఒత్తిడులు షరతులు పెట్టడములేదని ఆవిధముగా చేయదలుస్తే భారత దేశము కోరగానే శీఘ్రగతిన ఆయుధసహాయాన్ని పంపక పోయే వారమని అన్నారు గాల్‌బ్రెత్.

భారత ఉపఖండానికి ముఖ్యంగా భారతదేశానికి చైనా దురాక్రమణ ప్రమాదం శీఘ్రమైనదని యునైటెడ్ స్టేట్స్ భావిస్తున్నదని అందువల్లనే భారతదేశము కోరినవిధముగా రక్షణ సహాయాన్ని ఇస్తున్నదని చెప్పారు.

వాలాంగ్ సేలా పోరాటాలలో భారతసైన్యానికి కల్గిన నష్టాన్ని పూర్తిచేయడం ఆధునిక ఆయుధపాటుగ్రిని సరఫరాచేయడం సామాన్యమైనది కాదని భారత అవసరాలు పూర్తిచేయడానికి తోడ్పడుతున్నామని గాల్‌బ్రెత్ సూచించారు.

వరంగల్ - ఆదిలాబాద్ జిల్లాలో 8 లక్షల 37 వేలు పైగా నిధి సేకరణ

వరంగల్, జన 2

జాతీయ రక్షణనిధికై వరంగల్ జిల్లాలో డిసెంబరు 29 రకూ రు. 87697-71 లు 1638 631 గ్రాములు బంగారము చేకూరినట్లు అధికారపూర్వకముగా తెలుపబడింది. ఆదిలాబాదు జిల్లాలో డిసెంబరు 27 వరకూ రెండున్నర లక్షలనిధి, 850 గ్రాముల బంగారము, 17 రేడియోసెట్లు లభించాయి.

ఆదిలాబాద్ జిల్లా కైంపాగ్రామములో జరిగిన బహిరంగసభయందు ఒక గడియారం వేంపేయగా రూ 2652 కు అమ్ముడైంది. ఆదిలాబాద్ జిల్లా పౌరరక్షణ సమితివారు ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాదుల్లో రైఫిల్ క్లబ్బుల్ని ప్రారంభించడానికి నిర్ణయించింది. ఈ జిల్లానుండి ఎన్నికైన శ్రీ జి. నారాయణరెడ్డి (ఎం పి) 10 వేలు నిధికిసమర్పించారు. రైఫిల్ క్లబ్బులకు కొనవలసినవచ్చే 4 రైఫిళ్ళు 6 వేల తోటాలభర్తు కానే భరిస్తానని కూడా ఆయన ప్రకటించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రంగారావు నల్పీకర్ కృషిద్వారా ఆయన పర్యటనలో రు. 7771 లు వసూలైనాయి. ముధోల్ బి.డి.ఓ. పి. నర్సారెడ్డి (ఎం. ఎల్. ఏ.), గోపిడి గంగారెడ్డి (ఎం. ఎల్. ఏ) ల పర్యటనలో మరో 7 వేలు వసూలు చేయబడ్డాయి.

వరంగల్లు జిల్లాలో నగదునిధి బంగారం సేకరణ కార్యక్రమ అమ్మకంద్వారా రూ 1990, నేషనల్ కాండ్స్ అమ్మకము ద్వారా రు. 8200 బంగారము కాండ్లద్వారా రు. 2100 లు కూడా చేకూరాయి. వరంగలు మహిళా సంఘాలవారు 94 మట్కర్లు అల్లి పైనికులకు పంపించారు. గతవారములో వెన్నెంకుండలో జరిగినసభలో వెన్నెంకుండ పౌరరక్షణ సమితివారు కలెక్టర్ శ్రీ వాసారిరి రు. 83 00 93 లు వర్సు అందజేశారు. వెన్నెంకుండ సమితి నుండి యిప్పటికి 46402.93 లు నిధి వసూలైనట్లు సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరెడ్డి ప్రకటించారు.

దర్శించండి.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్.

1963 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

వివిధ శిక్షణసంస్థల కేంద్రాల్లో శిశుప్రదర్శన కార్యక్రమ నిర్వహణ.

జనవరి 4,5 తేదీలలో: ముషీరాబాద్, సుల్తాన్‌బజార్, మలక్‌పేట, నల్లకుంట, మల్లేపల్లి.

జనవరి 7,8 తేదీలలో: చార్మినార్, లాల్‌దర్వాజా, సైఫాబాద్, లేడీకార్టన్, ఖైరతాబాద్.

జనవరి 9,10 తేదీలలో: ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హోజ్ పెంట, బేగంబజార్, బన్సీలాల్ పేట, సికింద్రాబాద్.

జనవరి 11,12 తేదీలలో: గోల్కొండ, అజమాబాద్, విద్యానగర్, నవజ్‌నగర్, పురానాపుల్.

జాతీయ రక్షణ నిధికి రు. 3500 సమర్పించడానికి పాటుపడండి.

(Ex 68-14)

ప్రతి కొద్దిమొత్తం తోడ్పడును

జాతీయ రక్షణనిధికి జనవరి 28 వ తేదీవరకు రు. 8½ కోట్లు వసూలు చేయుటకు మన రాష్ట్రం అంచనా కు మేము ఇతోధికముగా తోడ్పడుటకు నిశ్చయించుకొని యున్నాము.

మా పార్కులేన్ క్లాత్ షో రూమ్‌లో 1963 జనవరి 1 నుండి 24 వరకు అయ్యే మొత్తం అమ్మకములో 5%

మరియు

జంటనగరములలోని మా 12 బ్రాంచీలకు డ్రైక్లీనింగ్ లేక డైయింగ్ కొరకు 1963 జనవరి 1 నుండి 24 తేదీవరకు మీరు పంపించే ప్రతి పులెక్ లేక సిల్కు దుస్తులపైన 0-05 నయాపైసలు ఇవ్వబడును.

ఈ పైకము మొత్తము "దక్కన్ బ్రాంచిల్" ద్వారా జాతీయరక్షణనిధికి 1963 జనవరి 28 తేదీన అందజేయబడును.

మీరు కూడా సహాయము చేయండి

ఫ్యాషన్స్

క్లాత్‌మర్చంట్ & ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

(A. A)

అబ్బాపురం వద్ద బెబ్బులిచే ఒక బాలుడు హతం

ఆర్మూరు బస్ స్టాండులో వెయ్యి రూపాయల జేబుదొంగతనం

నిజామాబాద్, జనవరి 2

ఆర్మూరు బస్సు స్టాండులో ఎవరో జేబుదొంగ శ్రీ యస్. వర్సాగౌడు అనునాతడు బస్సు ఎక్కుతుండగా అయన జేబులో ఉన్న వర్సు దొంగిలించాడు, అందులో వెయ్యి రూపాయలున్నాయి. పోలీసులు కేసు నమోదుచేశారు.

రెడ్డిపేటలో చోరి

కామారెడ్డి తాలూకా రెడ్డిపేట గ్రామములో శ్రీ లక్ష్మయ్య అను వాడని ఇంట దొంగలుపడి రు. 850 విలువగల అస్తి దోచుకున్నారు.

స్టేన్సిల్స్ దొంగతనం

జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయములోని స్టోర్ రూము నుండి రు. 560 విలువచేసే స్టెన్సిళ్ళు దొంగిలించబడ్డాయని కూడా తెలుస్తున్నది. పోలీసులుదర్యాప్తుచేస్తున్నారు.

అబ్బాపురంవద్ద బెబ్బులి విహారం

నిజామాబాద్ జిల్లా అబ్బాపురము పమిపాన అడవులలో బెబ్బులి విహరిస్తున్నది. గత వారములో పీరయ్య, పాయన్న అనువారు పశువులను మేపడానికిపోయి ఒక రాతిమీద కూర్చుండగా బెబ్బులిమీదపడివీరిద్దరు అనుబాలుని 14) చంపినది.

బొంబాయిలో ఎం. సి. చాగ్లా బాధ్యత

6వ తేదీన ఢిల్లీకి ప్రయాణం

బొంబాయి, జనవరి 2

బ్రిటన్‌లోని భారత రాయబారి ఎం. సి. చాగ్లా నేటి ఉదయం లండన్ నుండి ఇక్కడికి వచ్చారు. భారత ప్రభుత్వంతో సంప్రదించేందుకై ఆయన ఢిల్లీకి 6వ తేదీన వెళ్లుతారు. లండన్‌కు చాగ్లా జనవరి 17వ తేదీ వరకు చేరుకుంటారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులకు శ్రీ చాగ్లా ఇండియాకు ఆయుధ సహాయాన్ని ఇచ్చేందుకు దీర్ఘకాలిక ప్లాను తయారు చేయవలసి ఉన్నదని తెలిపారు.

బ్రిటన్ యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వాలు కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్‌తో ఒక అంగీకారానికి వస్తేనే అధికంగా ఇవ్వగలరా? అన్న ప్రశ్నకు ఈ సమస్యతో ఆయుధ సహాయానికి సంబంధం ఉండబోదని మనకు కావాల్సిన సహాయం ప్రజాస్వామ్య సంరక్షణకని శ్రీ చాగ్లా తెలిపారు. ప్రపంచ ప్రయోజనాలు ఆగ్నేయ ఆసియాలో ప్రజాస్వామ్య సంరక్షణతో ఈ సహాయము కోరబడుతున్నదని బ్రిటన్ యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వాలు గ్రహించాల్సి ఉన్నదన్నారు. పాకిస్తాన్‌తో సమంజసమైన ఒప్పందానికి రా ప్రయత్నిస్తున్నామని కాని బెదరింపులు ఒత్తిడుల వల్ల మనం లొంగేది లేదని చెప్పారు వీరు.

పాశ్చాత్య రాజ్యాల నుండి తనకు లభించే సహాయాన్ని పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా వినియోగించనని భారత దేశం హామీ ఇచ్చిందని, భారత దేశం చైనా దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికే తన రక్షణ శక్తిని పెంపొందించుకుంటున్నదనేది గూడా చాగ్లా తెలిపారు.

కాశ్మీర్ విషయమై మత దృక్పథముతో ఆలోచించకూడని ఆరిక రాజకీయ ప్రాతిపదికపై ఆలోచించాలని గూడా చాగ్లా కోరారు.

పాకిస్తాన్‌తో రాజీకి రావాలని పాశ్చాత్య దేశాలు భారత దేశంపై ఒత్తిడి తెచ్చే బదులు పాకిస్తాన్ మీదనే తేవాలని వీరన్నారు.

ఢిల్లీలో చైనాజాతీయుని అరెస్టు

భారత వ్యతిరేక చర్యలు కొనసాగిస్తున్నందుకు

న్యూఢిల్లీ, జనవరి 2

భారత వ్యతిరేక చర్యల కొనసాగిస్తున్నందున విదేశీయుల రిజిస్ట్రేషన్ కార్యాలయం వారు హువాంగ్ కిటింగ్ అను చైనా జాతీయుణ్ణి అరెస్టు చేశారు. ఇక్కడి ఒక ప్రముఖ రెస్టారెంట్‌లో హువాంగ్ గడచిన పద కొండు సంవత్సరాల నుండి పని చేస్తున్నాడు. అత్యవసర పరిస్థితి ప్రకటింపబడిన తర్వాత భారత వ్యతిరేకచర్యలు సాగిస్తున్నందుకు అరెస్టు చేయబడిన వారిలో ఇతను 11వ చైనీయుడు.

జాడోట్ విల్లికి షోంబే చేరిక

లియోపాల్డు విల్లి, జనవరి 2

కటాంగా అధ్యక్షుడు షోంబే నిన్న మధ్యాహ్నం జాడోట్ విల్లికి చేరాడు. షోంబే యుద్ధ విరమణకు విజ్ఞప్తి చేశాడని ఎలిజబెత్ విల్లికి పోరలుస్తున్నాడని తెలుస్తున్నది

క్వోలిజి నుండి షోంబే ఇక్కడికి వచ్చాడు.

సమితి స్థావరాలపై కటాంగా సైనికుల దాడి

లియోపాల్డువిల్లి, జనవరి 2

కటాంగా సైనికులు సాదా దుస్తులలో వచ్చి ఎలిజబెత్‌విల్లికి తూర్పునగల కాసాపా స్థావరముపై దాడిచేశారు. ఈ స్థావరము సమితి భారత సైనికుల ఆధీనములో ఉన్నది. సమితి సైనికులు వీరికి జవాబుచెప్పగా ఒక కటాంగా సైనికుడు చనిపోయాడు, మిగతా వారు పలాయన మంత్రం పఠించారు. డొంబోస్కో వైపువెళ్లిన సమితి ట్యూనీషియన్ గస్తీ సైనికులపై కటాంగా సైనికులు దాడిచేశారు. సమితి సైనికులు ఎదురు కాల్పులు జరుపడమువల్ల నల్గురు కటాంగా సైనికులు మరణించారు. మిగతావారు తమ టాంకు విధ్వంసక తుపాకులవదలి పారిపోయారు.

డబీర్‌పుర వైశ్య వీధి దేవాలయ పాలకవర్గం

హైదరాబాద్, జనవరి 2

ఇటీవల జరిగిన (డబీర్‌పుర) కోమటి వాడిలోని "శివమందిరం" సర్వసభ్య సమావేశంలో నుండిరం పాలకవర్గానికి జరిగిన యెన్నికలలో యీ క్రింది వారు యెన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు మాధంశెట్టి సత్యనారాయణగుప్త, గంధి నరహరి గుప్త, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు కాసుల శ్రీనివాసరావు, ఆర్. నాగరాజు, కోశాధిపతి శ్రీ చిన్నం శంకరయ్య.

శుభకృత్ సం॥ పుష్య శు॥ అష్టమి సా॥ 6-27 రేవతి రా॥ 1-49 వ॥ 8-33 మొ॥ 4-2 వరకు (శాలివాహన శకము: 13-10-1894) 8-1-1968 గురువారము

> "పరధర్మము నర్థంబును
> సరసంబగు విషయ
> సుఖము సద్గతియుం
> దపః పరిపాకమునన
> కలుగున్ నరునకుం
> దత్త్వద్విధాత్తనైపుణుం
> డైనన్."
>
> — భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

8 జనవరి 1968

గురు వారము

కమ్యూనిస్టుకూటమిలో విభేదాలు

—(o)—

ప్రపంచ కమ్యూనిస్టు కూటమిలో విభేదాలను గూర్చి కొంతకాలము నుండి అంతర్జాతీయ రాజకీయ వర్గాలలో చర్చలు జరుగుచున్నవి. ఈ విభేదాలనుగూర్చి రాజకీయ పరిశీలకులు వివిధ అభిప్రాయాలను ప్రకటించుచున్నారు. మొత్తము మీద విభేదాలు ఉన్న మాట మాత్రము సత్యము. చాలకాలము ప్రచ్ఛన్నముగానుండిన యీ విభేదాలు యిటీవలనే రేడియోల ద్వారా, పత్రికల ద్వారా, పార్టీ కార్యదర్శుల ప్రకటనలద్వారా బహిర్గతమైనవి. చైనా, ఆల్బేనియా కమ్యూనిస్టుపార్టీలు ఒకవైపునుండగా రష్యా నాయకత్వమున యితర కమ్యూనిస్టు పార్టీలన్నియును మరొక వైపునన్నవి. నూతన సంవత్సర సందేశములో రష్యా ప్రధానమంత్రి కృశ్చేవ్ స్వయముగా యీ విభేదాల అస్తిత్వమునుగూర్చి ప్రస్తావించి వానిని కుటుంబ కలహాలని వర్ణించినాడు. కాని కుటుంబ కలహాలు జాతివైరమై బద్ధశత్రుత్వముగా పరిణమించి అనేక ఫలితాలను కలిగించిన నిదర్శనాలు మన యెదుటనున్నవి.

ఈమధ్య ప్రకటితమైన యొక వార్త ప్రకారము రష్యా, చైనాల మధ్య వాణిజ్యవ్యాపారాలు చాల తగ్గిపోయినవని తెలియుచున్నది. 1961 వ సంవత్సరానికి పూర్వము ఉండిన వ్యాపారము నూటికి నలుబదవ వంతు తగ్గినట్లు తెలియుచున్నది. ఈ తగ్గుదలకు రాజకీయ కారణాలు ఉన్నవని చెప్పక తప్పదు. ఈ సంవత్సర మీతగ్గుదల మరింత పెరుగ గలదని అభిజ్ఞుల అభిప్రాయమై యున్నది. గడచిన పది సంవత్సరాలలో చైనాకు రష్యా అపారమైన ఆర్థిక సహాయము కావించినది. అయినప్పటికిని చైనా అభివృద్ధి చెందలేదు. చైనాలో వ్యవసాయ పరిస్థితి మిక్కిలి చెడిపోయినది. పారిశ్రామిక అభివృద్ధి యెంతమాత్రమును బాగుండలేదు. జనసంఖ్య దినదినము పెరిగి ఆకలి అతీతప్రమైన సమస్యగా పరిణమించినది. రాజకీయముగా కమ్యూనిస్టు కూటమిలో చైనా యేకాకియై పోయినది. ఇటువంటి పరిస్థితిలో తనకు బాకీయున్న అప్పును (ఇది రెండునూర్ల కోట్ల రూపాయలపై చిలుకని తెలియుచున్నది) తిరిగి చెల్లించవలసినదని రష్యా ఒత్తిడి చేయుచున్నది. ఈవిధముగా చైనాలో ఆంతరంగికముగా భయానకమైనపరిస్థితి వ్యాపించియున్నది. ఈ పరిస్థితి ఫలితముగా కలిగిన ఉన్మాదము వలన కాబోలు చైనా నియంతలు భారతదేశముపై దురాక్రమణను ప్రారంభించినారు.

చైనాలో రష్యాతోపాటు మరికొన్ని కమ్యూనిస్టు రాజ్యాలు తమ వాణిజ్యకార్యాలయాలను మూసివేసినవి. చైనాలోని వివిధ కర్మాగారాలలో పనిచేయుచున్న సాంకేతిక నిపుణులను రష్యా తిరిగి స్వదేశానికి పిలిపించుకొన్నది. స్టాలిన్ కాలములోనే చైనా-రష్యాలమధ్య ఆర్థిక సంబంధాలు చెడిపోయినవని అభిజ్ఞుల అభిప్రాయమై యున్నది. క్రమక్రమముగా యీ ఉభయదేశాల మధ్య విరోధము అతిశయించి 1960 వ సంవత్సరమునుండి తీవ్ర సంఘర్షణ ప్రారంభమైనది. చైనా అనేక విషయాలలో రష్యా మీద ఆధారపడియుండినది. ముఖ్యముగా పెట్రోలు మొదలగు వస్తువులు చైనాకు లేవే లేవు. ఈ పరిస్థితులందు ఈఉభయదేశాలమధ్య ప్రారంభమైన ఆశయాల సంఘర్షణను పరస్పరవిమర్శలు యేవిధముగా పరిణమించునో చూడవలసియున్నది. ఇవి యెట్లు పరిణమించినప్పటికిని ప్రజాస్వామిక దేశాలు కమ్యూనిస్టురాజ్యాల ఉపద్రవమునుగూర్చి జాగ్రత్తగా ఉండవలసిన అవసరము కలదని అభిజ్ఞులు కొందరు అభిప్రాయపడుచున్నారు. చైనాలో మావో ప్రభుత్వము త్వరలోనే పతనమై మిస్టర్ కృశ్చేవ్‌ను బలపరచుటం లేదని, దేశం విపత్తులో నున్న ఈ తరుణంలో వారు దమ్ము యివ్వకపోతే పుచెప్పడిస్తారని వారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ రక్షణనిధి సేకరణ కృషిలో యింకా ఉత్సాహ పూరితులై పనిచేయాలని అన్నారు.

శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ "ప్రస్తుత జిల్లాలోని పరిస్థితులను వివరించారు. దేశ రక్షణ విషయంలో కాతరుపుగా ప్రవర్తించడం దేశద్రోహమే నన్నారు. భారత దేశానికి అంతర్జాతీయ సహాయ సానుభూతులు అవిరళంగా లభించాయనీ న్యాయము ధర్మం, మన పక్షాన వున్నవనీ అట్లాంటప్పుడు మనం బాధ్యతతో మన శక్తిని కూడగట్టుకొని రక్షణ కృషి జరపాలనీ అన్నారు. పనిచేయని కాంగ్రెస్ కమిటీలను రద్దుచేసి మాతనకమిటీలను యేర్పాటు చేయగలమని అన్నారు. మన జిల్లాలోని కార్యకర్తలు అలాంటి అవకాశం కల్పించరని ఆశిస్తున్నామని అన్నారు. జిల్లాలోని శాసనసభ్యులు ఎం. పి. లు ముఖ్యంగా రక్షణ కృషికి పూర్తి సమయాన్ని వెచ్చించవలెనని కోరారు. ఖమ్మం పట్టణ కాంగ్రెస్ నూతనాధ్యక్షులుగ నియమించబడిన శ్రీ కోట పున్నయ్య, కార్యదర్శి శ్రీ కోనా పట్టాభిరామయ్యను శ్రీ సిద్ధారెడ్డి అభినందించారు.

మాస్కోలో భారతీయ ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 2

1968జూన్-జూలై మాసాలమధ్య మాస్కోలో ఒక భారతీయప్రదర్శనను ఏర్పాటుచెయ్యాలని భారతప్రభుత్వం నిర్ణయించింది.

గత 15 సంవత్సరాలలో భారత దేశం సాధించిన ప్రగతి, భవిష్యత్తులో అభివృద్ధికిగల అవకాశాలను, ఈ అభివృద్ధి విషయంలో రష్యాసహాయకగల పాత్రలనుగురించి రష్యాదేశ ప్రజలకు తెలియచేయడానికే ఈ ప్రదర్శన ఏర్పాటుచేయబడుతోంది. భారతదేశం రష్యా మార్కెటుకు అందచేయగల ముడిసరుకు కొంతవరకు ప్రాసెస్‌చేసిన సరుకులు, ఉత్పత్తి అయిన సరుకులు ఇందులో ప్రదర్శించడానికి ఉద్దేశించబడింది.

ప్రదర్శన, ఫిల్మ్ ప్రదర్శనలతోపాటు ప్రదర్శించబడే వస్తువులకుసంబంధించిన సమాచారం, వాణిజ్యానికి సంబంధించిన నియమ నిబంధనలు, వాటి ఎగుమతి దారుల పూర్తి చిరునామాలు ప్రదర్శనలో ఒక ప్రత్యేక కౌంటర్ వద్ద ప్రజలకు అందచేయబడుతుంది.

ఈ ప్రదర్శన ఏర్పాటుకు సందర్భముగా ఒక సలహాసంఘము వెలశింపబడింది. దీనికి శ్రీ జి.డి. బిర్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు.

ఈ ప్రదర్శనలో పాల్గొన దలచిన వారు ముందుగా తాము ప్రదర్శించదలచుకొన్న వస్తువులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేస్తూ 1968 ఫిబ్రవరి 28వ తేదీలోగా కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖకు (అంతర్జాతీయ వాణిజ్య విభాగం) చెందిన ప్రదర్శనల డైరెక్టరేటు కార్యాలయంవారి అమోదం పొందాలి.

తి. 29.12.62న హైదరాబాదు హిందీ ప్రేమి మండలి అధ్యక్షుడైన జరిగిన హిందీయోగ్యతా పత్ర వితరణోత్సవ దృశ్యాలు. ఈ కార్యక్రమానికి డాక్టరు రాజకిశోర్ పాండే అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు న్యాయ శాఖా మాత్యులు శ్రీ పి. వి. నరసింహారావుగారు యోగ్యతాపత్రవితరణ గావించారు. ఇందు డాక్టర్ రామకుమార్ వర్మ, డాక్టరు రామశరంజన్ పాండే మండలికార్యదర్శి శ్రీ చవాకుల నరసింహ మూర్తి చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మ ఉన్నవారి ప్రభృతులు, విద్యార్థులు గలరు.

రక్షణనిధివసూళ్ళకు ఖమ్మంనాయకుల విజ్ఞప్తి

జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో

(స్వ వి)

ఖమ్మం, జనవరి 2

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గత నెల 31వ ఖమ్మం జిల్లాకు ఏరియాలోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షతన జరుపబడింది.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హిరాలాల్ మోరియా సమావేశాన్ని ప్రారంభిస్తూ "మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులైనందుకు చాలా సంతోషకరమైన విషయమనీ, అందుకు వారిని అభినందిస్తున్నామన్నారు.

చైనా సామ్రాజ్యవాద దుర్భర్య చాలా భయంకర స్వరూపంధాల్చిందనీ ఆ దుర్భర్యను మనం మన సమగ్రజాతీయైక్య శక్తితో ఎదుర్కొంటూన్న విషమ ఘడియల్లో వున్నామనీ, కార్యకర్తలు అపమత్తులై పనిచేయవలసిన అవసరమొత్తైనా వున్నదనీఅన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అలగం వేంగళరావు ప్రసంగిస్తూచైనా శాంతివచనాలు అత్యంత విషపూరితాలని నేడు పూర్తిగా ఋజువైందనీ ఇక నుంచి వారి ప్రతిచర్య, ప్రతి మాటను చాలాజాగ్రత్తగా పరిశీలించాల్సివున్నదనీ మనజిల్లాలో కూడా చైనాభక్తులు కొందరు వున్నారు. వారి చర్యలు మాటలపై కార్యకర్తలు గట్టిపరిశీలన జరుపాలనీ అన్నారు. మనవద్ద పెద్ద భూస్వాములు పెద్దపెద్ద వర్తకులు, సంపన్న కుటుంబీకులు ఇంకా రక్షణ నిధి ఆవశ్యకతను గుర్తించినట్లు కనపడటం లేదని, దేశం విపత్తులో నున్న ఈ తరుణంలో వారు డబ్బు యివ్వకపోతే పుచెప్పడిస్తారని వారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ రక్షణనిధి సేకరణ కృషిలో యింకా ఉత్సాహ పూరితులై పనిచేయాలని అన్నారు.

శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ "ప్రస్తుత జిల్లాలోని పరిస్థితులను వివరించారు. దేశ రక్షణ విషయంలో కాతరుపుగా ప్రవర్తించడం దేశద్రోహమే నన్నారు. భారత దేశానికి అంతర్జాతీయ సహాయ సానుభూతులు అవిరళంగా లభించాయనీ న్యాయము ధర్మం, మన పక్షాన వున్నవనీ అట్లాంటప్పుడు మనం బాధ్యతతో మన శక్తిని కూడగట్టుకొని రక్షణ కృషి జరపాలనీ అన్నారు. పనిచేయని కాంగ్రెస్ కమిటీలను రద్దుచేసి మాతనకమిటీలను యేర్పాటు చేయగలమని అన్నారు. మన జిల్లాలోని కార్యకర్తలు అలాంటి అవకాశం కల్పించరని ఆశిస్తున్నామని అన్నారు. జిల్లాలోని శాసనసభ్యులు ఎం. పి. లు ముఖ్యంగా రక్షణ కృషికి పూర్తి సమయాన్ని వెచ్చించవలెనని కోరారు. ఖమ్మం పట్టణ కాంగ్రెస్ నూతనాధ్యక్షులుగ నియమించబడిన శ్రీ కోట పున్నయ్య, కార్యదర్శి శ్రీ కోనా పట్టాభిరామయ్యను శ్రీ సిద్ధారెడ్డి అభినందించారు.

బొందిలాలలో చైనీయుల దోపిడి

ఆక్రమణ కాలంలో చైనీయులు జరిపిన ఘోరకృత్యాలు

న్యూఢిల్లీ, జనవరి 2

చైనీయుల బహుమతులు, బెదరింపులు వాయవ్య సరిహద్దు ప్రాంతపు కొండజాతి వారిని సంతృప్తి పరచలేకపోయాయి, కదల్చ లేకపోయాయి.

నేఫా వాయవ్య సరిహద్దు ప్రాంతములోని ఆక్రమిత ప్రాంతాలనుండి ఉపసంహరించుకొన్నపుడు చైనీయులు సరిహద్దు వివాదముపై భారత దేశములో శాంతియుత పరిష్కారము కుదరకపోతే "మా ప్రాంతానికి"తిరిగి వస్తామని స్థానిక కొండజాతి ప్రజలతో చెప్పి వెళ్ళారని "ది స్టేట్స్‌మన్" ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇంగ్లీషు, చైనీస్, టిబెటియన్ భాషలలో ప్రచురించబడిన కరపత్రాలను పంచిపెట్టటము ద్వారా మా, గ్రామాలలో ప్రతి ఇంటికి ఆ కాగితాలను అతికించటము ద్వారామా చైనీయులు ఈవార్తను తెలిపారనిగూడా ఆ విలేఖరి వ్రాస్తున్నాడు. బృంద సమావేశాలలోగూడా వారు తమ భావాలను వెలిబుచ్చారని, కొన్నిసందర్భాలలో ఆ సమావేశాలకు భయపెట్టి ప్రజలను తీసుకొచ్చేవారిని ఆ విలేఖరి తెలుపుతున్నాడు.

ముందుగా ఆలోచించునిచేసిన ప్రచారం

ఆ కరపత్రాలను పంచవలసిన తరుణము రావటానికి చాలా కాలము ముందే అవి చైనా ప్రచారవిభాగము చేత తయారు చేయబడినాయని వాటికై ఉపయోగించిన కాగితము, అవి పంచిన తీరు విశదము చేస్తాయి.

చైనావారి త్రిసూత్రి ప్రతిపాదనను, ఆ తరువాతి యుద్ధ విరమణ ప్రతిపాదనలనూ వివరిస్తూ "చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వ ప్రకటన" అనే పేరుతో ఆరుపేజీల కరపత్రము ఒకటిన్ని, ముఖ్యార్థ సమయాన్ని పాటించినట్లుగా "నవంబరు 21 అర్ధరాత్రి 13గంటలకు" విడుదల చేశారు.

చాలాసమావేశాలలో చైనావారు ప్రేక్షకులకు మూడు చెంచాల నిండా అన్నం, మరోమూడు చెంచాల నీరు పంచిపెట్టినట్లు తాము స్థానిక ప్రజలక్షేమాలని చెప్పి భూపంపిణీ విషయములో అసలు కమ్యూనిస్టు భావాలే మిటో విశదీకరించటానికి ప్రయత్నించినట్లు ఇప్పుడు వార్తలు అందాయని ఆ విలేఖరి చెప్పాడు.

అయితే ప్రజలలో చాలామంది ఆ కరపత్రాలను సివిల్ అధికారులకు ఇప్పుడు అందజేయడమే వారు ఆ మాటలకు మోసపోలేదని విశదము చేస్తుంది. తమ ఆక్రమణ క్రింద ఉన్న కాలములో చైనావారు బొందిలాలోని ప్రభుత్వ పశువుల శాలను ఖాళీ చేసి, ఆ పశువులలో కొన్నింటిని బహుమతిగా తమతో సహకరించటానికి గాను ప్రజలకు పంచిపెట్టారు.

చైనావారు తుపాకులను చూపి భయపెట్టి తమ మొక్కజొన్నపంటను కోసుకెళ్ళారనీ వారి ఆక్రమణక్రింద ఉన్న గ్రామములోని తప్పించుకుపోటానికి ప్రయత్నించినందుకు నలుగురు పశువులుగల కుటుంబము ఒకదాన్ని శాల్చివేశారనీ ఖైటాం గ్రామమున్నుండి వచ్చిన కొంతమంది చెప్పారు.

బొందిలాలోని ప్రతి ఇంటినీ చైనీయులు దోచుకున్నారు. తమకు ఉపయోగముగా ఉండే ప్రతిదాన్నీ, ఉక్కు వస్తువులు, ఫర్నీచర్, విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రాలు, అన్ని పత్రి పరికరాలు, పడకలు, మందులు-వారు తీసుకెళ్ళారు.

ఒకప్రౌఢమందిరానికి సమీపములో ఉన్న ప్రాంతమంతటా టిబెట్ మత గ్రంథాలలోని పేజీలను వెదజల్లారు: దాని ముఖద్వారమువద్ద ఒక కంచెకు సమీపములో నాలుగు తుపాకి గుండ్ల రంధ్రాలుగల కుక్క శరీరాన్ని పడేసి వెళ్ళారు.

తవాంగులోని గృహాల దోపిడి

బొందిలాను చైనావారు ఆక్రమించటము మూలముగా విపరీత నష్టము సంభవించిందని నేఫా కమిషనర్ శ్రీ పి.ఎన్. లూథ్రా చెప్పారని ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేఖరి తెలుపుతున్నాడు. పంచేమ కార్యకలాపాలను నిర్వహించే విభాగాలను యేర్పాటు చేసిన భవనాలన్నీ చైనావారు ఖాళీ చేశారు.

బొందిలాకు 6 మైళ్ళ దూరంలో వున్న సలారీ వ్యవసాయ క్షేత్రములోని గొర్రెలు, పందులు, కోళ్లుమొదలైన పశుగణాన్నంతటినీ చైనావారు స్వాహా చేశారు.

ఆహార పదార్థాలకొరకు చైనావారు తవాంగ్ ప్రాంతములోని ప్రతి యింటిని దోచుకున్నట్లు తెలుస్తున్నదని "హిందుస్తాన్ టైమ్సు" ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. దండయాత్రి జరుపుతున్న సైనికులు అక్టోబరు 26న కొంత మంది గొల్లవారిని, తమకు తమ గొర్రెలను వప్పచెప్పలేదని కాల్చి చంపేశారు.

మొక్కజొన్న పంట లూటీ

నేఫాలో లోహిత్ విభాగములో తాము ఆక్రమించుకున్న ప్రాంతములో చైనా సైనికులు, చేల నుండి మొక్కజొన్న పంటనుబలవంతానతోసుకెళ్లారని గౌహాటీ నుంచి వార్తలు అందాయని "హిందూస్తాన్ సమాచార్" వార్తా సంస్థ తెలిపింది.

ద్వితీయ రక్షణ శ్రేణిగా చెప్పబడే చైనా సైన్యము ఆ మొక్కజొన్న చేల ప్రాంతములో జొరబడి, స్థానిక ప్రజలమండి లాక్కున్న వ్యవసాయ పరికరాలతో దోచుకుంది.

చిక్కడపల్లిలో ముక్కోటి ఉత్సవాలు

హైదరాబాద్, జనవరి 2

చిక్కడపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో యీ నెల 6 వ తేదీ ఆదివారం (పుష్యశుద్ధ ఏకాదశి) ఉదయం స్వామివారి విశ్వరూప దర్శనం సాయంత్రం పూజలు జరుగుతాయి. ఈ పూజలు 5 రోజులపాటు సాయం సమయంలో నిర్వహించబడతాయి. జనవరి 10 వ తేదీ సాయంత్రం 5 గంటలకు పరమపద ఉత్సవం జరుగుతుంది.

వరంగల్ జిల్లాలో గిరిజనుల విరాళం

వరంగల్, జనవరి 2

నర్సంపేట పంచాయత్ సమితిలోని పటూరు బాగారం గిరిజనులు జాతీయ రక్షణనిధికి రు. 81024 మరియు 800 గ్రాముల బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. ఒక ఆంధ్రగిరి జనుడు తాను మూడు సంవత్సరాలుగా కూడబెట్టిన మొత్తంరు. 150 రక్షణనిధికి ఇచ్చాడు.

వరంగల్ జిల్లాలోని ములుగు పంచాయత్ సమితి రు. 60421 నెక్కొండ సమితి రు 63595 మరిపెడ సమితి రు 85163 పర్కాల సమితి రు. 52 వేలు రక్షణ నిధికి ఇచ్చాయి.

మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో మొత్తం 3.72 లక్షలు

రక్షణనిధి వసూళ్ళకై ప్రతి వ్యక్తి రూపాయి ఇవ్వాలని సంకల్పం

మహబూబ్‌నగర్, జన 2

మహబూబ్‌నగర్ జిల్లాలో నేటివరకూ రక్షణనిధి క్రింద 3 లక్షల 2 వేలు వసూలు చేయబడినట్లు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి (ఎం. ఎల్. సి.) ప్రకటించారు.

ప్రతి వ్యక్తి రూపాయి చొప్పున జనవరి 26 లోగా 15 లక్షల వసూలుకు కంకణం ధరించబడింది. కలెక్టర్ శ్రీ రామచంద్రారెడ్డి కలివి వాల్లు దిబాలు జిల్లాలో పర్యటించి లక్ష 10 వేలు నగదు, 45 తులాల బంగారం సేకరించారు. వారికి వేయబడిన పూలమాలలు రు. 1651 లకు పాటపాడబడ్డాయి. మన్నమూరు క్లాకులో మూడేళ్ళ పసిపాప వాల్గడాల వాణెం రక్షణ నిధికి సమర్పించగా ఆ వాణెం వేలంవేసినప్పుడు సమితి అధ్యక్షుడు శ్రీ రామాచారి రు. 40 కొన్నారు. ఒక అంధ భిక్షువు తన యాచన మొత్తం రు. 1-12-0 నిధికి ఇచ్చివేశాడు. భోలాపూర్‌లో ఒక హరిజనుడు అరతులం వెండి ఉంగరం ఇవ్వగా వేలంవేసినప్పుడు రు. 118 కి అమ్మకమైంది. దాన్ని జిల్లా పరిషత్ అధ్యక్షుడే తీసుకొని తాను ప్రసంగించే ప్రతి సమావేశంలో ఆ ఉంగరాన్ని వేలంవేయ నిర్ణయించారు. అధిక మొత్తం 26 వేలు బిజినేపల్లి బ్లాకులో లభించింది.

నల్గొండలో

సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గత ఆదివారంనాడు మిర్యాలగూడా సభలో తనకు వేసిన పూలమాల వేలంవేయగా శ్రీ ఓరుగంటి లచ్చయ్య రు. 616 లకు కొన్నారు. శ్రీ లచ్చయ్య మరో రు. 116 లు, 3 ఉంగరాలు కూడా ఇచ్చారు.

మిర్యాలగూడాలో ఒక సాంస్కృతిక ప్రదర్శనానికి అధ్యక్షత వహించిన మంత్రి పి. వి. 5 రు. 500 విలువగల కరెన్సీ నోట్ల దండను శ్రీ కర్నాటి రత్నయ్య వేశారు. ఈ ప్రదర్శన సందర్భంగా మంత్రికి 12 వేల రూపాయల నిధి సమర్పించబడింది. ఇప్పటికి మిర్యాలగూడా డివిజన్‌లో 76 వేలు వసూలైనట్లు ఆర్. డి. ఓ. శ్రీ కె. వి. భూపాలరావు తెలియజేశారు. శ్రీ రామకవచం వ్రాసిన "కడిగొట్టు" నాటకం, శ్రీ వారణాసి వెంకటనారాయణశాస్త్రి వ్రాసిన బుర్రకథ "తల్లి ఋణం" యీ సందర్భంగా ప్రదర్శించబడ్డాయి.

నల్గొండ జిల్లాలో యిప్పటికి 8.70 లక్షలు వసూలైంది. 1570 గ్రాముల బంగారం కూడా చేకూరింది. 5 వ తేదీన ముఖ్యమంత్రికి నల్గొండ నిధిలో 3 లక్షలకు చెక్కు సమర్పించబడుతుంది.

బ్రదుకా కాలేజీ రక్షణ సమితి

బ్రదుకా కామర్స్ కాలేజీ రక్షణ సమితి అధ్వర్యాన ఆదివారంనాడు హైదరాబాద్ లిబర్టీ టాకీసులో "లామేరేజి" సినిమా ప్రదర్శన నిర్వహించబడి రు. 2601 రక్షణ నిధికి వసూలుచేసి సమర్పించబడింది.

ఫిన్లాండులో క్రొత్త కరెన్సీ

హెల్సిని, జనవరి 2

వంద పాతమార్కుల విలువతో సమానమైన క్రొత్త మార్కులు నేడు ఫిన్లాండులో ప్రవేశపెట్టబడినవి. ఒక యు. ఎస్. డాలరుకు 3.3 క్రొత్త మార్కులు వస్తవి.

ఈ క్రొత్త మార్కుపోట్లు ఫిన్లాండులో నిన్నటినుండి దేశ వ్యాప్తంగా అమలులోనికి వచ్చాయి. క్రొత్త కరెన్సీకి పాత కరెన్సీకి రంగులోనే కొంత మార్పు ఉన్నది.

కటాంగాలోని సమితి సైన్యాలు

అత్యాచారాలకు దిగాయని షోంబే ఆరోపణ

బ్రాజవిల్లి, జనవరి 2

కామినా పట్టణములో ఎట్టిప్రధాన సంఘటనలు జరుగలేదని సమితి యుద్ధాంతో చేసినవ్రకటనను కటంగా నాయకుడు షోంబే ఖండించేశాడు.

కామినాలో ప్రజలు కూరకోతకోయబడినవారని షోంబేఆరోపించాడు. కామినా గండి కటాంగా సైనికులు వ్రజలపై ఎట్టి అత్యాచారాలు జరుగకుండా ఉండేందుకు ముందుగానే ఉపసంహరించుకున్నారని, కాన్గా మొన్నా ఎలిజబెత్‌విల్లి, జాడోట్‌విల్లి మధ్యగల టుంబ్వేపై సమితి సైన్యాలు పెద్దపెట్టున దాడిచేశాయని ఈతమ అన్నాడు.

'లకిడిప్' ద్వారా నూరు రూపాయలు ఆర్జన

హైదరాబాదు, జనవరి 2

ప్రభుత్వ వైద్యశాలకు చెందిన ఆక్షిలరీనర్సు మిడ్ వైఫ్‌లు నర్సింగ్ విద్యార్థినులు మాతనసంవత్సరాది పండగనాడు నిన్న "లకిడిప్" నిర్వహించారు. ఈ కార్యక్రమములో అన్నత్రి నిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొనిలకిడిప్ ద్వారా రూ. 100 లకు పైగా సేకరించారు ఈ మొత్తములో కొంతరక్షణనిధికివిరాళంగాయిచ్చారు. డా॥ తజ్జుల్ హుస్సేన్ ప్రభుత్వ లకిడిప్‌కు ప్రారంభోత్సవం చేసింది. డా॥ ఖుర్షీద్ ఆరా బేగం మొదట డిప్‌ను తీసింది. డా॥ శరన్నా, డా॥ తేజోమతి, శ్రీమతి శశిరేఖ ప్రభృతులకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. నర్సుల నేషనల్ ఎమెర్జెన్సీ కమిటీ ఎన్. ఎన్. ఏ. యూనిట్ సభ్యులు తీసుకొన్ననిర్ణయం దృష్ట్యా కుమారి లిల్లి థామస్, కుమారి బి. సులోచన, తదితరుల ఆధ్వర్యాన లకిడిప్ కార్యక్రమంఏర్పాటు చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం

విజయవాడ, జనవరి 2

ఇటీవల సంఘ కార్యాలయము విజయవాడలో కవి పాదుషా శ్రీ కొప్పు రావూరి సత్యనారాయణగారి అధ్యక్షతన సభజరుపబడినది.

తెనాలి, నంద్యాల, మంగళగిరి, నిడదవోలు, అప్పికట్ల, గుడివాడ వగైరా పల

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

జనవరి 4 శుక్రవారం

ఉ: 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే), 6-35 శాస్త్రీయ సంగీతం వివరణ, 6-40 అం-వా. 6-45 భక్తిరంజని, 6-55 సుక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 గాంధీ మార్గము, 7-30 హిందూస్థానీ సంగీత కిరణ, 7-45 మహమ్మద్ వజీర్: తుమ్రీ, 8-00 అం- వా, 8-15 ఎ. గోపాలం, 9-00 ప్రసారవిరామ.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ), 12-30 శాస్త్రీయ కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 రేడియో కళాశాల. 1-30 మహమ్మద్ వజీర్: తుమ్రీ, దాదా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ నివలె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ నివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీ లోకలకు, 7-00 తె-వా, 7-15 గాంధీ పద్ (ఉర్దూ), 7-30 ఉ-వా, 7-45 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 విజయవాడ నివలె, 9-45 దేశ్ తుమ్ హారా దేశ్ మైం హూం: నాటిక (హిందీ) రచన: ఎస్. ఇబ్రహీం, 10-15 మహమ్మద్ వజీర్: వందరిబాధ్ తల్లా, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-05 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాదు ఎ వలె, 12-10 వరస్వతీవీణ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వాతావరణ సూచన, గోపాలం, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము, 7-45 సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కార్మిక సలహామండలి

ఉపసంఘం నియామకం

హైదరాబాదు, జనవరి 2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సలహామండలి నియమావళి క్రింద దిగువపక్షాలతో ఒక ఉపసంఘాన్ని నియమించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. 1962 అక్టోబరు 25వ తేదీనుంచి ఈ ఉపసంఘం నియమించబడ్డట్లు భావించబడుతుంది. కార్మికశాఖ కమీషనరు (అధ్యక్షుడు) శ్రీ ఆర్. రామానందరావు, పరియా పర్సనల్ మేనేజరు, ఐ.ఎల్.టి.డి. గుంటూరు (సభ్యుడు) శ్రీ పి.ఎల్. ఖండారి, నిర్మూర్ కాగితంమిల్లుల కార్యదర్శి, నిర్మూర్ (సభ్యుడు) శ్రీ కె ఎల్. నరసింహం, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి హైదరాబాదు (సభ్యుడు) శ్రీ ఎస్.వి. గిరి, మజ్దూర్ సంఘం అధ్యక్షుడు (సభ్యుడు)

ఈ ఉపసంఘం పరిపాలితస్థాయి ఉత్తర్వులను వివరంగా పరిశీలించి, రాష్ట్ర కార్మిక సలహామండలి కార్యదర్శికి, ఉపసంఘం స్థాపించబడిన తేదీ నుంచి మూడునెలలలోగా తనసిఫారసు సమర్పిస్తుంది.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో జనవరి 8 వ తేదీనుంచి 9వ తేదీ వరకు యేర్పాటయినఆర్థికశాఖామంత్రి పర్యటన కార్యక్రమం రద్దు అయింది.

కర్ణాటక సంగీతం, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే), 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీ మార్గము, 7-30 గాత్రసంగీతం, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాదు వలె, 9-00 వార్తా సమీక్ష, 9-05 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 లలిత సంగీతము, 12-30 శాస్త్రీయ కార్యక్రమము, 1-00 వీణ, వయొలిన్ ఆర్. కృష్ణమూర్తి, ఆర్. రామనాదన్. 1-30 గాత్రసంగీతం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము, 7-45 సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

లేఖావళి

విశారద పరీక్షలో ఉత్తీర్ణులైన వారి సమస్యలు

అర్యా!

ఆంధ్రసారస్వత పరిషత్ హైదరాబాదు వారిచే నిర్వహింపబడిన "విశారద" యందు ఉత్తీర్ణులై చాలామంది వున్నత పాఠశాలలయందును మాధ్యమిక పాఠశాలలయందును, జూనియరు తెలుగుపండితులుగా పనిచేయుచున్నారు. వారిని ప్రతిసంవత్సరాంతమున ఉద్యోగాలనుంచి తొలగిస్తున్నారు. కాని యీనెల మూడవవారికున జిల్లాపరిషత్తువారిచే పాఠశాలలకు ఒకపత్రముపంపబడినది. అందులో 1957 వ సంవత్సరమునకు పూర్వము విశారదప్యాసై ఉద్యోగంచేయువారిని భాయముచేయుమని విద్యాశాఖ డైరెక్టరు తెలిపినట్లు వ్రాయబడినది.

కానీ 1957వ సంవత్సరము తరువాత ప్యాసై ఉద్యోగముచేయువారికి యేవిధమైన కల్పింపక వ్యర్థులు చేయుట వారిదురదృష్టము. 1957 న పూర్వమున్న "సిలబస్" నకు తరువాత "సిలబస్" నకు కొంత తేడా యుండుటయే కారణమేమో అంత మాత్రాన వారిని వ్యర్థులచేయక పూర్వపు సిలబస్‌తో సమానమగు ఒక పరీక్షజరిపి అందుత్తీర్ణులైనవారికిగాని, యేదేనొక టైపింగు యేర్పాటుచేసి వ్యంతభర్తులతో సైనా హోదాలై అందు వుత్తీర్ణులైన వారినిగాని 1957 కు పూర్వము విశారద పరీక్షయందుత్తీర్ణులై ఉద్యోగము చేయువారితో సమానముగా చూచునట్టుగా పభుత్వము వారితో యత్నింప ప్రార్థన.

తమరు అధ్యక్షులుగా నున్న ఈ సంస్థయందుత్తీర్ణులైనకొందరు వ్యర్థులై యిక్కట్లు పడుచున్న ఈ పరిస్థితిలో తమ దయావీక్షణముల వారిపై ప్రసరింపజేసి వారికి కొంతవిలువ కల్గుటకై సర్వవిధముల యత్నింపగలరని వేడుకొనుచున్నాము. విదలపాలిటి కల్పవృక్షమువని, పుదారహృదయుడవని, సాహితీ పక్షపాతివని, ఆంధ్రసారస్వత పరిషత్ అధ్యక్షులని తెలిసి మీకు మొరపెట్టుకొనుచున్న మా మొరల దయతో ఆలకింప ప్రార్థన. ప్రత్యక్షముగా మిమ్ముదర్శించి మిమ్ము వేడుకొను అవకాశహీనుల దయచూడ ప్రార్థన. ఇట్లు

ముండ్లపాడు గ్రామము, విజయపు గిద్దలూరు తా: కర్నూలు జిల్లా. కృష్ణమూర్తి

బోధన్ తాలూకాలో పోస్టాఫీసుల కొరత

అర్యా!

నిజామాబాద్ జిల్లా బోధన్ తాలూకాలోని కొత్తపల్లి యిరవపల్లి గ్రామాలలో పోస్టల్ సౌకర్యములు లేక ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కొత్తపల్లి "యశ్వాస్‌పురం" "నాగేంద్రపురం" "బసవాపురం" బర్దీపూర్ గ్రామాలకు 3 మైళ్ళ దూరమునగల జల్లాపల్లి పోస్టాఫీస్ నుండి పుతరములు మొదలగునవి బట్వాడా చేయవలసి యున్నది. ఇందువల్ల సదరు గ్రామాలకు పోస్టల్ సౌకర్యము సరిగా లేక అందక ఇబ్బంది పడుచున్నారు. యీ గ్రామాల జనాభా 4 వేలు. ఆ గ్రామాలకు అందుబాటులో వున్న కొత్తపల్లి గ్రామంలో బ్రాంచి పోస్టాఫీసును నిర్మించాలి. యీ గ్రామానికి పంచాయతీ బోర్డు కూడా వుంది. అలాగే శక్కర్ నగర్ పోస్టాఫీసుకు రెండు మైళ్ళు దూరముగల యిరవపల్లి గ్రామ జనాభా 16వందలు. యీ గ్రామంలో కూడా పంచాయతీబోర్డు వుంది. యీ గ్రామంలో కూడా పోస్టాఫీసు నిర్మించాలి. ఇందువల్ల పోస్టల్ డిపార్టుమెంటు వారికి ఏ మాత్రము నష్టము రాక పోగా ఆదాయం కూడా రాగలదు. యిరవపల్లి, కొత్తపల్లి గ్రామాలలో బ్రాంచి పోస్టాఫీసులను నిర్మించి, ప్రజలకు పోస్టల్ సౌకర్యము కల్పించాలని పోస్టల్ డిపార్టుమెంటు వారిని కోరుచున్నాను. ఇట్లు

వేమూరిబాలయ్య కార్యదర్శి బోధన్ తాలూకా రైతు సంఘం

గిద్దంగులలో ధాన్యరక్షణ

పురుగులు పట్టకుండాచేసే కొత్త పద్ధతి

న్యూఢిల్లీ, జన 2

గిద్దంగులలో నిలవచేసే ధాన్యానికి పురుగులు పెడదను తగ్గించే కొత్త పద్ధతిని లండన్ చేరువలోనిస్లేలోని బిటిష్ వ్యవసాయ పరిశోధనల మండలి తాలూకుపరిశోధనాలయంలో రూపొందించారు.

క్రిములనుచంపే పొగను గిద్దంగిలో నింపించి అప్పటికిఉండే క్రిములను నిర్మూలిస్తారు. ఆతరువాత ధాన్యాన్ని సన్నటి తాగితాలతోకప్పి మళ్ళక్రిములనుచంపే వాయువును పంపిస్తారు. తాగితం చిల్లులగుండా పొగమాత్రమే పోతుంది. క్రిములు పోవడానికి దోవ ఉండదు. గుగ్గిలం బ్రోమైడ్ల పొగను పంపిస్తారు గిద్దంగులలోకి. పొగవల్ల ధాన్యానికి చెడువు జరగకుండా సన్న సన్న రంధ్రాలున్న ఉల్లిపొర తాగితం కప్పుతారు పొగమాత్రమేపోవడానికి వీలైన చిల్లుల ప్లాస్టిక్ పట్టాను కూడా ఇందుకు ఉపయోగిస్తారు.

కొత్త బహుమతి బాండ్ల అమ్మకం

ఆర్థిక మంత్రి దేశాయిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 2

ఏటా రెండున్నర శాతం వడ్డీ కాక బహుమతులు పొందడానికి వీలు గల ప్రీమియం బహుమతిబాండ్ల స్కీముకు నిన్న ఇచ్చట ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయి ప్రారంభోత్సవం చేశారు.

న్యూఢిల్లీలో పోస్టాఫీసు నుండి రు. 2 వేల విలువగల ఈ కొత్త బాండ్లు దేశాయి కొన్నారు. ఈ స్కీముకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ దేశాయి దేశ రక్షణ కృషికై మన వనరుల నన్నింటిని సంఘటితం చేయాలని మన స్వాతంత్ర్యాన్ని సంఘటిత పరుచుకోవాలని కోరారు. ఎట్టి కష్టనష్టాలైనా ఓర్చి మనం భారత భూభాగం నుండి చైనాదురాక్రమణ దాడుల ఖాళీ చేయగల మన్నారు.

నగరంలో ప్రీమియం పైజీ బాండ్ల అమ్మకం

మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, జన 2

ఆంధ్రప్రదేశ్ మహాదాయాలు, చిన్న మొత్తాల పొదుపుశాఖ మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి యీ ఉదయం యిక్కడి జనరల్ పోస్టాఫీసులో ప్రీమియం పైజీ బాండ్ల అమ్మకానికి ప్రారంభోత్సవం జరిపారు.

కౌంటర్ వద్ద మొదటి ప్రీమియం పైజీబాండును శ్రీమతి సదాలక్ష్మి కొన్నారు. ఆపిమ్మట నేషనల్ సేవింగ్సు రాష్ట్ర కమీషనర్, నేషనల్ సేవింగ్సు రాష్ట్ర సలహా మండలి ఉపాధ్యక్షులు, శ్రీమతి ఏ. శ్యామలాదేవి మొదలైన వారు యీ బాండ్లను కొనడం కనిపించింది. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, మంత్రి ప్రస్తుత ఆత్యవసర పరిస్థితిలో దేశంలో వున్న వనరులన్నిటినీ సమీకరించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు. దేశములో ప్రతిఒక్కరూ ఉదారంగా విరాళాలిచ్చి ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడులు పెట్టాలన్నారు.

ప్రీమియం పైజీబాండ్లు, ఇతర పొదుపు సెక్యూరిటీలకు సంబంధించిన వివరాలను తెలిపే పుస్తకాలను, కరపత్రాలను అమర్చి, జనరల్ పోస్టాఫీసును చక్కగా అలంకరించారు.

గ్రామాలకు 3 మైళ్ళ దూరమునగల జల్లాపల్లి పోస్టాఫీస్ నుండి పుతరములు మొదలగునవి బట్వాడా చేయవలసి యున్నది. ఇందువల్ల సదరు గ్రామాలకు పోస్టల్ సౌకర్యము సరిగా లేక అందక ఇబ్బంది పడుచున్నారు. యీ గ్రామాల జనాభా 4 వేలు. ఆ గ్రామాలకు అందుబాటులో వున్న కొత్తపల్లి గ్రామంలో బ్రాంచి పోస్టాఫీసును నిర్మించాలి. యీ గ్రామానికి పంచాయతీ బోర్డు కూడా వుంది. అలాగే శక్కర్ నగర్ పోస్టాఫీసుకు రెండు మైళ్ళు దూరముగల యిరవపల్లి గ్రామ జనాభా 16వందలు. యీ గ్రామంలో కూడా పంచాయతీబోర్డు వుంది. యీ గ్రామంలో కూడా పోస్టాఫీసు నిర్మించాలి. ఇందువల్ల పోస్టల్ డిపార్టుమెంటు వారికి ఏ మాత్రము నష్టము రాక పోగా ఆదాయం కూడా రాగలదు. యిరవపల్లి, కొత్తపల్లి గ్రామాలలో బ్రాంచి పోస్టాఫీసులను నిర్మించి, ప్రజలకు పోస్టల్ సౌకర్యము కల్పించాలని పోస్టల్ డిపార్టుమెంటు వారిని కోరుచున్నాను. ఇట్లు

వేమూరిబాలయ్య కార్యదర్శి బోధన్ తాలూకా రైతు సంఘం

శ్రీ కాటూరివారికి ప్రముఖుల జోహార్లు

హైదరాబాదు, జనవరి 2

గత నెల 25 వ సుప్రసిద్ధ కవి శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు స్వర్గస్థులైనందున డా: గుడిగు వేంకట సీతాపతి అధ్యక్షతను సంతాప సభ దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యాలయ భవనములో జరిగినది.

డాక్టర్ సీతాపతి శ్రీ కాటూరి వారి గుణగణాలను ఉగ్గడిస్తూ వారు చేసిన కొద్దిపాటి పంచనలూ, గ్రంథాలూ అశేష కీర్తిని సంపాదించాయి. ఆ గ్రంథాలు ఆంధ్ర సాహిత్యంలో చిరస్థాయిగ నిలబడగల శక్తి గలిగినట్టివి. వారి రచనలు అమూల్యమైనట్టివి. ఆంధ్ర భారతి మంచి రత్నాన్ని పోగొట్టుకున్నది అన్నారు.

శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య ఆంధ్ర జాతీయ కళాశాల పరిచయం దగ్గరనుండి దక్షిణ భారత హిందీ ప్రచార సభతో ఉన్న సంబంధాలను, వారి కృషిని గురించి వివరించారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యదర్శి, శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ శ్రీ కాటూరివారు పరస్వతి పుత్రులు, ఆంధ్ర లోకానికి తీరని లోటు వారి మృత్యువు, సభకు వారు చేసిన సహాయం మరువరానిదన్నారు.

శ్రీ అడవి శ్రీ కృష్ణమూర్తి ఉపన్యసించారు.

తరువాత సానుభూతి తీర్మానం చేస్తూ వారి కుటుంబమునకు అందజేయడానికి నిశ్చయించారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని సంతాప ప్రకటన

శ్రీ తిరుపతి కవిశ్వరుల ఆశీర్వచనలనందుకొనిన జంట కవుల వేదికలో ముఖ్యులు శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి ప్రియ శిష్యులు గాను, ప్రముఖ సాహితీపరులుగాను, సుప్రసిద్ధ దేశభక్తులు గాను వినిపిల్లిన శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి అస్తమయానికి విచారం వెలిబుచ్చుతూ వాంపల్లిలోని వేమన ఆంధ్ర భాషా నిలయము పాలకవర్గ సభ్యులు తమ గాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సంతాప ప్రకటనలో శ్రీ కాటూరి సేవానిరతికి జోహార్లు అర్పించబడినవి.

కోగంటి దుర్గా మల్లికార్జునరావు సంతాప ప్రకటన

శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు పామర్రునుంచి యిలా వ్రాస్తున్నారు:

సుప్రసిద్ధ కవిశ్వరులైన శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు దివంగతులైనందున ఆంధ్ర వాఙ్మయమునకు తీరనిలోటు వాటిల్లింది. వారి మృతికి చింతిల్లుచూ వారి కుటుంబమునకు నా సానుభూతిని తెలియచేయుచున్నాను.

సిద్ధిపేట రచయితల ప్రశస్తాంజలి

స్థానిక జూనియర్ బేసిక్ పాఠశాలలో భారతీయ రచయితల సమితి, సిద్ధిపేట శాఖ సభ్యులు శ్రీ పరిగొండ రామచంద్రరావు అధ్యక్షతన సభజరిపి సుప్రసిద్ధ కవి శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారి మరణములకు సంతాపము వెలిబుచ్చిరి.

శ్రీ వేముగంటి నరసింహాచార్యులు, శ్రీ బి. రామచంద్రం, శ్రీ యం. తత్వరచరణ్, శ్రీ డి. నరసింహాచార్యులు, శ్రీ కాలాంజనేయశర్మగారలు శ్రీ కాటూరివారి జీవిత విశేషములను గురించి ప్రసంగించిరి. భారతీయ రచయితల సమితి ప్రాంతీయ కార్యదర్శి శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి శ్రీ కాటూరి వారి కవితా రీతులను గురించి ఉపన్యసించిరి. శ్రీ వేముగంటి నరసింహాచార్యులు కాటూరి వారిపై వ్రాసిన పద్యములు చదివిరి. మౌనముగా నిలబడి సభ్యులు కాటూరివారి ఆత్మశాంతికై తీర్థానమువామోదించిరి.

రక్షణనిధి వసూళ్ళకు యువకుల దీక్ష

నిజామాబాదులో సాంస్కృతిక ప్రదర్శనాల నిర్వహణ

నిజామాబాదు, జనవరి 2

జాతీయ రక్షణ నిధికై నిజామాబాదు పట్టణ యువజన సంఘంవారు గత నెల 28 నుండి 25 వరకు చిత్రకళా, నృత్య మరియు నాటకాదిసాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిరి. 28 వ తేదిన టౌను హాలులో నిర్వహింపబడిన చిత్రకళా ప్రదర్శనమునకు లభించిన పరిశ్రమల శాఖా మాత్యులు శ్రీ లక్ష్మీనర్సయ్య ప్రారంభోత్సవము జరిపిరి. ప్రప్రథమంగా నిర్వహింపబడ్డ ఈ ప్రదర్శనలో స్థానిక యువ చిత్రకారుల చిత్రములే గాక యావదాంధ్ర యువచిత్రకారులనుంచి సేకరించబడిన 200 చిత్రములు చిత్రప్రదర్శనమునకు శోభనిచ్చినవి. మంత్రి శ్రీ లక్ష్మీనర్సయ్యగారు మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. వి. గంగాధర్, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చౌటపల్లి హన్మంతరెడ్డి కలెక్టర్ కె. వి. నటరాజన్ గారు సభ్యులు శ్రీయుతులు డాక్టర్ కె. వి. రెడ్డి, రాంగోపాలరెడ్డి, అచ్చాంపూర్ రంగారెడ్డి, నాగనాథ్ తమ్మేవార్, శ్రీ నివాసరెడ్డి, గిరిరాజ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సూర్యనారాయణమూర్తి మరియుపురప్రముఖులు పత్రికా విలేఖరులు ఈ చిత్రప్రదర్శనమును తిలకించిరి. మంత్రిగారు ఈ చిత్ర ప్రదర్శనము నిర్వహించిన యువజన సంఘం వారిని, చిత్రకళా ప్రదర్శన కన్వీనరు పైబరంధాములు గారిని ప్రశంసించిరి. యువజనులు ముఖ్యంగా తమ శాలేజ విద్యార్థులు ఈ చిత్ర ప్రదర్శనము యితరదక్కగా ఆకర్షణీయంగా నిర్వహించడం చూచి ఆనందం వెలిబుచ్చిరి. 25 వరకు యీ ప్రదర్శనము నిర్వహించబడినది.

25 వ తేదీ రాత్రి జాతీయ రక్షణ నిధి వసూళార్థం టౌను హాలు నందు యువజన సంఘంవారి ఆధ్వర్యమున వినోద కార్యక్రమములు నిర్వహింపబడినవి. శ్రీ మల్లేశ్వరి బాలనాట్య మండలివారిచే "పరి న్యాయం" అను సాంఘిక నాటిక, యువజన సంఘము కల్చరల్ అసోసియేషన్ వారిచే "కుక్కపిల్ల దొరికింది" అను హాస్య నాటిక, కూన్పి ఆర్టు థియేటరువారిచే "రాజాపురుషోత్తముడ"ను చారిత్రక నాటకము ప్రదర్శింపబడినవి. లేడీ ఇందిర నృత్యాలు ప్రదర్శనకు ప్రత్యేకత నిచ్చాయి. విజయకుమార్, సాగర్ గౌడు, ధర్మపురిగారల నృత్యాలు ప్రేక్షకుల నెక్కువ ఆనంద పరచినవి. యువజన సంఘ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. సుబ్బారావుగారి వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైనది.

యువజన సంఘ వాయకులు శ్రీయుతులు ఎం. రామస్వామి, ఎం. తిరుపతిరావు, బి. ఎల్లెన్న, పి. నారాయణ రెడ్డి, జగన్మోహనరావు, ఎం. గంగా కిషన్, ఎ. సూర్యప్రకాశ్, ఎ. లక్ష్మణ్, శ్రీ వేణు, ఎస్. రత్నాకర్ కె. వెంకటేశ్వరరావు, టి. సుబ్బారావు, ఎ. సుబ్బారావు, శ్రీ నివాస రెడ్డి, పైబరంధాములు, శివరాం రెడ్డి, కుమారి ఛాయాదేవి, పాత్రాల్య లక్ష్మి, ఎ. పాత్రాల్యాంగారలు అవిరళంగాకృషిసల్పి చిత్రకళా, నృత్యాది వినోద కార్యక్రమ విజయానికి తోడ్పడిరి.

పెంపుడు కొడుకుతో అక్రమ సంబంధాన్ని అనుమానించి భార్యహత్య

హైదరాబాదు, జన 2

తాను పెంచుకున్న పిల్లవాడు పెరిగి యువకుడయినాక అతనితోతనభార్య అక్రమసంబంధాలుకలిగిఉంటున్నదన్న అనుమానంపై ఎల్లయ్య (50) అనువాడు మొన్నరాత్రి పల్లురు సంతానముతోపాటు నిద్రిస్తున్న తన భార్య గండమ్మ (30)ను కత్తితోపొడిచిచంపి పోలీసులకు వశమయినాడు. మల్లేల్లి వద్ద కామాటికుంటలో యీ సంఘటన జరిగింది.

మహాత్ముల ప్రసాదము

హైదరాబాద్, జనవరి 2

మకరసంక్రాంతి సమయమున యథాప్రకారము హజ్ దాదా హయత్ కలందర్ మరియు శ్రీ హాథీ రాయ్ కాకాగారు ప్రసాధించిన దమ్ము, దగ్గు, ఆస్మా మొలల బాధము యీనెల 12, 18 తేదీలలో ప్రొద్దున 8 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు హుస్సేని ఆలం కమాను ఎదుటవున్న శంకర్రావు సైకిల్ టాక్సీ దుకాణములో ఇవ్వబడును.

వ్యాధిపీడితులు ఔషధమును ఒక సారి మాత్రము సేవించవలెను. జిల్లాలోనివారు 8 అణాల స్టాంపులు పంపించి తెప్పించుకొనవచ్చును.

వేలకొలది రోగపీడితులు దీనివలన లాభము పొందిరని శ్రీ శంకర్రావు తెలుపుతున్నారు.

టెండర్ నోటీసు నెం. 15

దిగువ నుదాహరించిన పనికి అట్టివనుల నిర్వహించగల రవాణా దఖస్తీలనుండి ప్రొహిబిషన్ ఇంజనీర్, సింథెటిక్ డ్రగ్స్ ప్రొహిబిషన్, హైదరాబాద్ (ఆం. ప్ర)చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	టెండరు ఫారము వెల	టెండర్ డిపాజిట్	టెండర్ నెం.	పని పూర్తి కాలము
మంచిర్యాల ఎ.సి.సి. ఫ్యాక్టరీ నుండి: హైదరాబాద్ నిమీవమున కూకట్ పల్లి వద్దగల ప్రొహిబిషనర్కు సైట్ డివిజన్ స్టోర్స్‌కు సిమెంటు రవాణా చేయుట.	రు. 100-00	రు. 5-10	K-2 80	రోజులు

(1) టెండర్లు 9-1-1968 సా: 3-0 గం: వరకు తీసుకోబడును.
(2) టెండర్లు 9-1-1968 సా: 4-0 గం: తెరువబడును
(3) అంశముల షెడ్యూలుతో టెండరు ఫారము మరియు స్పెసిఫికేషనులు 3 1-1968 నుండి 7-1-1968 మధ్యన సరోజినీలలో ఉదయం 10-0 నుండి సా: 3-30 మధ్యన అమ్మబడును. టెండర్ డాక్యుమెంట్ ఖరీదు వాపసు యివ్వబడదు.
(4) ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు పంపించగల కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండరు చేయవలెను.
(5) ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారం పని నిర్వహించవలెను.
(6) గెలుపొందిన టెండరుదార్లు ప్రొహిబిషన్ ఇంజనీర్‌చే తుది నిర్ణయము చేయబడిన ప్రకారము పని పొందిన 8 రోజులలోపు అగ్రిమెంటు బాండు వ్రాసి యివ్వవలెను.
(7) కోరబడిన డిపాజిట్ పైకమును ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్‌నందు చెల్లించవలెను. పైన పేర్కొనబడిన వారిపేర హైదరాబాద్‌లోని ఏ షెడ్యూలు బ్యాంకుపేర డ్రాఫ్టులద్వారా చెల్లించవచ్చును. చెక్కులు అంగీకరించబడవు.
(8) టెండరు డాక్యుమెంట్లు పొందుటకు పూర్వము కోరేయెడల స్టేట్ పి. డబ్ల్యు. డి. రైల్వేలతోగల రిజిస్ట్రేషన్ ప్రూఫ్‌ను అందజేయవలెను.
(9) బయట ప్రదేశములలోని కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్లు కోరేయెడల అట్టివారు టెండరు డాక్యుమెంట్లకు సంబంధించిన పైకము మనియార్డరు రసీదులను అతిపరచుమ సరైన సమయములో అందునట్లు పంపవలసినదిగా కోరబడుచున్నది. పోస్టల్ రవాణాలోజరిగే ఆలస్యములకు యీ సంస్థ బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ తరపున

గాంధీభవన్: హైదరాబాద్ తేది: 31-12-62

(టి. వీరభద్రరావు) ప్రొహిబిషన్ ఇంజనీర్ సింథెటిక్ డ్రగ్స్ ప్రొహిబిషన్

4 వ సంయుక్త వారం!

మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 7-30, 10-30.

లిబర్టీ- నాందేడ్.

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

ఆటల వేళలు: నా: 3-00, 6-15, 9-30.

3 వ వారము!

ఏ. వి. ఎమ్. స్టుడియోస్ సమర్పించు మురుగన్ బ్రదర్స్:

ప్రజాశక్తి

దర్శకత్వం: ఎ.సి. త్రిలోకచందర్ ఎం.ఏ.

సంగీతం: విశ్వనాథన్ & రామమూర్తి

నా: ఇ. వి. సరోజ, లీలా, కుమారి సరస్వతి, రామదాస్, అశోకన్, ఆనందన్.

నౌరంగ్- సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15 9-30.

రాజరాజేశ్వరి- వరంగల్

శశిమహల్ - రాయ్‌చూర్

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

ఆఖరి రోజు

ప్రేక్షకులు అన్ని ఆటల వేళల మార్పులు గమనించగలరు:

కాలిదాస్ వారి:

శ్రీరామాంజనేయ యుద్ధం

(కొత్త ప్రింటు) (తెలుగు)

నా: శ్రీరంజని, సంధ్య, హేమలత, అమర్‌నాథ్, రాజనాల, మిక్కిలినేని, రఘురామయ్య, కాంతారావు, మారిబాబు.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 3-00, 7-30 మరియు 10-30.

—ఉదయశ్రీ విడుదల.

6 వ సంయుక్త వారం!

సారథి స్టూడియోస్:

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ.

దీపక్ రాజేశ్వర్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-30, 10-30.

—నవయుగ.

మీ బంగారం దేశరక్షణకు అమూల్యమైనది

పెట్టెలలో మూలుగుతూన్న మీ బంగారాన్ని, బంగారపు ఆభరణాలను బంగారపు బాండ్లుగా మార్చి, పాతిక శాతం వడ్డీని సంపాదించండి.

నేడే 6½%-1977 బంగారపు బాండ్లను కొనండి

ఈ బాండ్లను సంపద పన్ను, మూలధనపు లాభాల పన్ను వుండదు.
మీ కిచ్చిన బంగారం మీరెలా అభించిందో చెప్పమని అడగరు.

1963 ఫిబ్రవరి 11వ తేదీ వరకూ విక్రయింపబడతాయి

ఇవి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని కార్యాలయాలలోను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు, దీని సబ్సిడియరీ బ్యాంకులలోను విక్రయించబడతాయి.

DA 62/654

హైదరాబాద్‌లో మొదటిసారి

మద్రాస్ సిస్టర్స్ మరియు సినీ కళాకారులు

శశి-కళ

మరియు

మహాల

(తమస్వంత వాద్యబృందంతో)

సమర్పించు



భరతనాట్యం, కథక్, మణిపూరి, భాంగ్రాడ్యాన్స్, ఫెదర్ మన్, మార్వాడి నృత్యములు.

అంతర్జాతీయఖ్యాతనృత్యములు ప్రాంతీయ భాషలలో (11) పాటలుగలవు

రేపు రాత్రి 9-0 గంటలకు

ఎగ్జిబిషన్ థియేటర్ - హైదరాబాద్;

ప్రవేశ రుసుము: రు. 20/- 15/- 10/- 5/- 2/-

ఎగ్జిబిషన్ థియేటర్ వద్ద రు. 20/- కు రిజర్వేషన్: సంప్రదించండి: ఫోన్ నెం. 4168.

టికెట్లు లభించు ప్రదేశములు: (1) బృందావన్ హోటల్ (హైదరాబాద్), (2) నియో మైసూర్ కేఫ్ (హైదరాబాద్), (3) న్యూ తాజ్ మహల్ హోటల్స్ (హైదరాబాద్), (4) రాయల్ హోటల్ (హైదరాబాద్), (5) అజంతా టాకీస్ (సికింద్రాబాద్), (6) మొదలియార్ టాకీస్; అలిడ్స్ (హైదరాబాద్), (7) సూర్యవైకిల్ షెడ్స్ (నారాయణగూడ) హైదరాబాద్

రేపే గొప్ప విడుదల

వినోదములను నృత్యములను చూచి ఆనందించండి.

ఈగల్ ఫిలిమ్స్:

★ ప్రొఫెసర్ ★

(ఈస్ట్‌మన్ కలర్)

శా: మమ్మిక్కపూర్, కల్పన, ప్రవీణ్ చౌదరి, ప్రతిమాదేవి, లలితా పవార్.

సంగీతం: శంకర్ జైకిషన్.

దర్శకత్వం: లేఖ్ టాండన్.

రాయల్ & నటరాజ్ (నూతన థియేటర్)

హైదరాబాద్ మహబూబ్ కాలేజీ ఎదుట, సికింద్రాబాద్

రేపు 4 ఆటలు: 12-00, 2-45, 7-30, 10-30

రేపు 4 ఆటలు: 10-15, 2-00, 7-30, 10-00

రెండు థియేటర్‌లయందు ఉ॥ 11-00 నుండి 1-00 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

మరియు

ప్రకాష్- గుల్బర్గా. 10.1.68 సాదియా-భారంగాబాద్.

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

16 వ సంయుక్త వారం!

విఠల్ ప్రొడక్షన్స్ వారి:

మదనకామరాజు కథ (తెలుగు)

శా: శాంతారావు, రాజశ్రీ, అనురాధ, రాజబాల.

జగత్ సైదాబాద్ — అమర్ చిక్కలగూడ

ఆటలు: 7-30 10-30.

త్రిశూల్ - శ్రీనగర్

రేపటి నుండి: విజయలక్ష్మి (అమీర్‌పేట)

—పూర్ణాపిక్చర్స్ విడుదల.

ఎయిర్ వైస్‌మార్షల్ జస్వంత్ సింగ్ మరణం

న్యూఢిల్లీ, జనవరి 2

తూర్పు మండల వైమానిక దళ దళపతి ఎయిర్ వైస్‌మార్షల్ కజ్వార్ జస్వంత్ సింగ్ నిన్న తెల్లవారు ఝామున 5 గంటలకు గుండెపోటుతో కలకత్తాలో మరణించారు.

ఆయన బ్రిటన్‌లో నిలాటిమోర్‌లో గల సంయుక్త దళాల శిక్షణ కళాశాల పట్టభద్రుడు. 1937లో ఆయన సైన్యములో చేరారు. 1949 జూన్‌లో వైమానిక దళంలో చేరారు. ఘనా వైమానిక దళం నిర్మాణానికి సలహా యివ్వడానికి ఆయన ఘనాకు కూడా వెళ్ళి వచ్చినారు.

సెంట్రల్ రైల్వే ఎంప్లాయిమెంటు నోటీసు

1) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో రు 150-240 (ఎఎస్) గ్రేడులో వర్క్‌మేస్త్రీలుగా నియమింపబడుటకు యీ దిగువ అర్హతలు. అనుభవమూ ఉన్న అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

2) (ఎ) వర్కింగ్ డ్రాయింగులను తెలుసుకోడానికి, అప్పుడప్పుడు అందజేయబడే ఉత్తర్వులను అర్థంచేసుకోడానికి, తన పని వారి మన్నర్లు నిర్వహించడానికి, ఇంగ్లీషులో కొద్దిపాటి ఉత్తర ప్రత్యుత్తరాలు నడపడానికి తగిన విద్య ఉండాలి.

(బి) మేసవరీ, శాంక్షిట్, కలప పనులు ముఖ్యంగా స్పెసిఫికేషన్లను గురించి తుణ్ణంగా తెలిసి ఉండాలి.

(సి) భవనాలు, వంతెనలు మున్నగు నిర్మాణాలను వర్కింగ్ ప్లాన్లప్రకారం నిర్వహించగలగాలి.

(డి) వయఃపరిమితి-40వ వత్సరాల వరకు.

3) ఈ పదవులు పూర్తిగా తెంపరి పదవులు. పై అర్హతలు కలిగి యిప్పటికే సర్వీసులో ఉన్న సిబ్బంది కూడా దరఖాస్తులుపెట్టవచ్చు.

4) గుర్తింపబడిన ఏ సంస్థలో నైనా వర్క్‌మేస్త్రీ లేదా అటువంటి టెక్నికల్ కోర్సు ప్యాసైనట్లయితే అదనపు అర్హతగా పరిగణించబడుతుంది.

5) ఎన్నుకోబడిన అభ్యర్థులు సికింద్రాబాద్ డివిజన్‌లో ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధపడి ఉండాలి.

6) వ్రాతపూర్వకమైన పరీక్షకు లేదా ఇంటర్వ్యూకు పిలవబడిన అభ్యర్థులు సొంతఖర్చులతో హాజరు కావాలి. ప్రయాణపుగాని, టి.ఏ. గాని ఇవ్వబడవు.

7) పై అర్హతలూర్హ అభ్యర్థులు దిగువ వివరాలు తెలుపుతూ తమ సొంత దస్తూరీలో దరఖాస్తులు పంపాలి. దిగువ పేర్కొన్న వాటిలో 2,4,5,6 అంశాలకు సాక్ష్యం లేదా కవిసం రెండు సర్టిఫికెట్లు -అందులో ఒకటి గెజిటెడ్ ఆఫీసరుదై ఉండాలి-అవసరమైనవి:

(1) పూర్తిపేరు, చిరునామా (బ్లాక్ కాపిటల్ అక్షరాల్లో.)

(2) జననతేదీ (క్రీస్తుశకం.)

(3) కులం.

(4) షెడ్యూల్డు కులమా, షెడ్యూల్డుతెగవారా.

(5) విద్యార్హతల వివరాలు (విద్య, జనరల్ - టెక్నికల్-స్పెషల్.)

(6) అంతకు క్రితంచేసిన ఉద్యోగం, అనుభవం వివరాలు (ప్రస్తుతోద్యోగాల్లోఉన్నవారు తమపై గెజిటెడ్ అధికారుల ద్వారా పంపాలి.)

8) దరఖాస్తులుచేరుటకు ఆఖరు తేది 15-2-1968. అతర్వాతవచ్చిన దరఖాస్తులు పరిగణించబడవు.

9) పై వివరాలన్నీ తెలుపుతూ పంపేదరఖాస్తుల్ని డివిజనల్ పర్సనల్ ఆఫీసర్, సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్-ఎ.పి. చిరునామాకు కవరుపైన "వర్క్స్‌మేస్త్రీ పదవి నియామకానికి" అని వ్రాసిపంపాలి.

వరంగల్‌లో ఉద్యానవనం

మున్సిపల్ వ్యవహారాలశాఖ డైరెక్టర్ చే ప్రారంభోత్సవం

వరంగల్, జన 2

హనుమకొండ బస్‌స్టాండులో రు.8 వేలు ఖర్చుతో నెలకొల్పబడ్డ "వాటర్ కూలర్‌కు రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాలశాఖ డైరెక్టర్ శ్రీ మొహమ్మద్ బిన్ షబీర్ గత ఆదివారంనాడు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన, వరంగల్ నగరంలో యేర్పాటు చేయబడ్డ పార్కుకు ప్రారంభోత్సవం చేశారు.

మున్సిపల్ వ్యవహారాలశాఖ డైరెక్టర్ శ్రీ మొహమ్మద్ బిన్ షబీర్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ పట్టణపౌరుల అవసరాలను తీర్చుటకు అవసరమయ్యే ధనాన్ని సేకరించుటకు వున్న అవకాశాలను పరిశీలించాలని పురపాలక సంఘాలకు సలహా యిచ్చారు. ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచు కొనుటకు పన్నులు విధించటంతోపాటు లాభదాయకమయిన సంస్థలను ప్రారంభించాలని సూచించారాయన. మున్సిపాలిటీలు తమబడ్జెటు ప్రతిపాదనలను రూపొందించే సమయములో పట్టణ పౌరులకు కనీస సౌకర్యాలు కల్పించుటకు ప్రయోజనకరమైన ప్రాజెక్టులు నిర్వహించుటకు దోహదం చేసే దశల వారీ ప్రగతి పథకాలు అమలుకు సంబంధించిన విషయాలు కూడ దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

వరంగలు మున్సిపల్ చైర్‌మెన్ శ్రీ పి. ఉమారెడ్డి మాట్లాడుతూ వరంగల్‌లో కూడ ఒకవాటర్ కూలర్ యేర్పాటు చేయాలన్న ప్రతిపాదన వరంగల్ మున్సిపాలిటీదృష్టిలో వున్నదన్నారు. పట్టణంలోని ముఖ్యమైన కేంద్రాలన్నింటిలోను ట్రాఫిక్ ఐలండ్లు నిర్మించే ప్రతిపాదన కూడా మున్సిపాలిటీ పరిశీలనలో వున్నదని ఆయన తెలియచేస్తూ వరంగలను సుందర నగరంగా రూపొందించుటకై నిర్దేశించబడ్డ కార్యక్రమం అమలుకు దోహదంచేయు సృజనాత్మకమైన సలహాలు ఇవ్వడానికి ముందుకు రావలసిందనిప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితిలో వ్యవసాయోత్పత్తి

డాక్టర్ రాం సుభాగ్‌సింగ్ ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 2

"శత్రువుల దాడివల్ల యిటీవల దేశంలో పెల్లుబుకిన శక్తి, ఉత్సాహాలను తగుమాదిరిగా మళ్లించి ఉత్పత్తి కృషితో ప్రజాసంస్థలు భారీయెత్తున పాల్గొనేటట్టుచేయడానికి ప్రయత్నించడం జరుగుతుందని" కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రాంసుభాగ్ సింగ్ యిక్కడ అన్నారు. ఆహార, వ్యవసాయ సంస్థ గణాంక శాఖ డైరెక్టరు, డాక్టర్ పి.వి.సుబాత్ మెచిరు ప్రసంగించిన సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేంద్రవ్యవసాయ మంత్రి తమ ప్రసంగంలో యింకా యిలాఅన్నారు: "దేశంలో పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పాటు చేసి వాటిని పెంపొందించటంతో, అభివృద్ధి కృషిలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడానికి అవసరమైన వ్యవస్థకటికయారైంది. పై మంచి శాఖ అడుగునుంచే" వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి వాటిని అమలుజరపే నిమిత్తం యీసంస్థలను వినియోగించుకోడానికి ఆ మేరకు ఒక యంత్రాంగాన్ని సమకూర్చాలి చేసుకోవలసి వుంది.

ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయాభివృద్ధికి కాలా ప్రాధాన్యమేర్పడింది. పాయుధ సైన్యాలకు ఆహారము, మాలువస్త్రాలు, ఉన్నిబట్టలు సరఫరా చేయడం దృష్ట్యానేమి ముఖ్యముగా పట్టణప్రాంతాలలో గిరాకీ పెరగడంతోపాటు ధరలు కూడా పెరిగిపోకుండా చూసేనిమిత్తం తగినంతగా సరఫరాలు అందచేయవలసిన అవసరము దృష్ట్యానేమి, యీ కార్యక్రమాన్ని జరూరుగా నిర్వహించవలసివుంటుంది. ప్రస్తుతవ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి వాటిని అత్యవసరపరిస్థితికి తగినట్టు తీర్చిదిద్దుకోవలసి ఉంటుంది.

గ్రీసు రాజదంపతులరాక

న్యూఢిల్లీ, జనవరి 2

రాష్ట్రపతి ఆహ్వానముపై గ్రీసు రాజదంపతులు త్వరలో ఇండియా సందర్శించ నున్నారు. ఇండియాలో వీరిపర్యటన ఫిబ్రవరి 2న ప్రారంభమవుతుంది.

నిజాంకు మనిఆర్డర్లు

హైదరాబాద్, జనవరి 2

జాతీయ రక్షణనిధికి తాను మరికొంత విరాళమివ్వలేనని నిజాం అశక్తతను కవరచిన మీదట కేరళ రాష్ట్రము నుండి నిజాంకు కొన్నిమని ఆర్డర్లుబాగా అవి త్రిప్పివంపబడినవి.

ఇవన్నీ చాలా కొద్దిమొత్తాలలో హేళనపూర్వకంగా పంపబడినట్టివని తెలుస్తున్నది.

కుటుంబ నియంత్రణ సంస్థ, నారీసుధార్ సంఘం పెవిలియన్

మహిళలు బాలల సంక్షేమం వివిధ పాంసారిక సమస్యల సలహా కేంద్రం నిర్వహణ

హైదరాబాద్, జన 2

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో ఆంధ్రప్రదేశ్ కుటుంబనియంత్రణ సంస్థ వారు ప్రజారోగ్యశాఖ స్టాలుకు ప్రక్కనే ఒక పెవిలియన్ యేర్పాటుచేశారు. ఈ పెవిలియన్‌లో వివాహిత పురుషులకు, వివాహిత మహిళలకు వేరు వేరుగా క్లినికులు నడుపుతున్నారు. ఉచితముగా సలహాలు, ప్రదర్శన పూర్వకమయిన వివరణలు యీ పెవిలియన్‌లో నిపుణులు అందజేస్తారు. క్లినిక్కులు సాయంత్రం 6 నుండి 8 వరకూ ప్రతిరోజూ పని చేస్తాయి.

ఇదే పెవిలియన్‌లో రాష్ట్ర నారీ సుధార్ సంఘం ఆధ్వర్యాన సలహా కేంద్రంకూడా ఒకటి నిర్వహింపబడుతున్నది. మహిళలు, బాలల పునరావాసం, వారికి శిక్షణ, విద్య, వృత్తి విద్యలు గరవడం, వికలాంగ బాలుర జీవనోపాధులు, సాంఘిక దైహిక లోపాలున్నబాలలకు సైకోథెరపీ విధానమునకు, వివాహాత్పూర్వ సమస్యా విజ్ఞానం, వ్యక్తిత్వ పోషణ, తదితర సెక్స్ విజ్ఞానం, వివాహానంతర సమస్యలు. కుటుంబ నిర్వహణ. సంతాన నిరోధం, విడాకులు మున్నగు అనేక అంశాలపై ప్రయోజనాత్మకమైన సలహాలను సాయంత్రం 5 నుండి 8 వరకూ ఈకేంద్రంనుండి పొందవచ్చు.

కెనరా బ్యాంకు పెవిలియన్‌కు శ్రీ పాటిల్ ప్రారంభోత్సవం

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములోని కెనరా బ్యాంకు ప్రచార శాఖ పెవిలియన్‌కు నిన్న కేంద్రఆహార మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ ప్రారంభోత్సవం జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి, రాష్ట్రమంత్రులు డా॥ చెన్నారెడ్డి, డా॥ లక్ష్మీనరసయ్య కూడా పెవిలియన్‌ను సందర్శించారు.

ఖద్దరు గ్రామ పరిశ్రమల బోర్డు స్టాలు

నిన్న శ్రీ పాటిల్ ఖద్దరు గ్రామ పరిశ్రమల బోర్డువారిస్టాలుకుకూడా ప్రారంభోత్సవంజరిపారు. కాటిబెల్లం దానితో తయారయ్యే వస్తువులు, కాటి, ఈతఆకులతో తయారు చేసే వస్తువులు, తోళ్ళ పరిశ్రమ ఉత్పత్తులు బెల్లం కలకండ నరుకులు మున్నగునవి స్టాలులో ప్రదర్శిస్తున్నారు.

బాలల చిత్రకళా ప్రదర్శనం

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని ఆర్ట్ గ్యాలరీలో నేడు మేయర్ శ్రీమతి కుముదినీదేవి శంకర్స్ అంతర్జాతీయ బాలల చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభించారు. ఎగ్జిబిషన్ సొసయిటీ రాష్ట్ర లలితకళా అకాడమీలు దీనిని యేర్పాటు చేశాయి. అకాడమీ అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి స్వాగతమిచ్చారు. బాలల ఊహలు, వారి ప్రపంచమే వేరనీ విద్యాసంస్థలలో బాలల చిత్రకళాభివృద్ధిని పెంపొందించే ప్రత్యేక కృషి అవసరమనీ శ్రీమతి కుముదినీదేవి అన్నారు. ఈ ప్రదర్శనములో 78 దేశాల బాలలు వేసిన 693 చిత్రాలు ఉంచారు. ఇవన్నీ బహుమతులు పొందిన చిత్రాలే.

అఖిలభారత చిత్రకళా ప్రదర్శనం

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన సంఘం, హైదరాబాద్ లలితకళా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆర్ట్ గ్యాలరీలోనే జనవరి రెండవ వారంలో 22 వ అఖిల భారత చిత్రకళా ప్రదర్శనము యేర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా భారత దేశమంతటి నుంచి 128 మంది చిత్రకారులుమండి మొత్తం 808 ప్రదర్శన చిత్రాలు అందాయి. రు. 250 లు చొప్పున నగదు బహుమతులు పొందిన 8 చిత్రాలతో సహా మొత్తం 102 చిత్రాలను ప్రదర్శనకై ఎన్నిక చేయడం జరిగింది. సమాచార పౌరసంబంధాలశాఖలోని స్టాఫ్ ఆర్టిస్టు శ్రీ సిహెచ్. సూర్యప్రకాశరావుకు నగదు బహుమతితో పాటు సంఘం బంగారు పతకమును బహూకరించారు.

ప్రకాశంనగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

సికింద్రాబాద్, జనవరి 2

ప్రకాశంనగర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గత నెల 30 న జరిగినది. సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు యెన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు వి. దేవదత్తం, పి. రామకృష్ణారావు, ప్రధాన సంయుక్త కార్యదర్శులు, కోశాధికారి శ్రీయుతులు డి. పీరమణి, కె. కె. స్వామిరావు, టి. వి. పద్మనాభన్, సభ్యులు శ్రీయుతులు కె. వి. వి. శర్మ, వై. నారాయణమూర్తి, యం. రాజగోపాల్, కె. మల్లికార్జున్, పి.శోభనాచార్యులు, ఎస్.యం. యం. గుప్త, మరో ముగ్గురిని సభ్యులుగా తర్వాత కోఆప్ట్ చేసుకొనుటకు అసోసియేషన్ సభ్యులు నిశ్చయించారు.

రాష్ట్రపతి రివెన్యూమంత్రికి అనంతపురంలో పౌర సన్మానం

పొట్టి శ్రీరాములు హైస్కూలు భవన శంకుస్థాపన సందర్భంగా

అనంతపురము, జనవరి 2

రాష్ట్రపతి రివెన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి యిటీవల ఇక్కడ పొట్టి శ్రీరాములు హైస్కూలు భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భములో పట్టణ మున్సిపాలిటీ ఆయనకు పౌరసన్మానము చేసింది. పౌరసన్మాన పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీ డి. నర్సిములుచెట్టి, రాష్ట్రమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డికి సమర్పించారు. రాష్ట్రమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తమకు మున్సిపాలిటీ చేసిన సన్మానానికి ఉదితరితిని జవాబు చెబుతూ పేరూరు ప్రాజెక్టు నిర్మించుటకు రాష్ట్రప్రభుత్వము ఒక కోటిరూపాయలు ఖర్చు చేసినా దానిలోకి నీరురానందున రైతులు యీ ప్రాజెక్టువల్ల యింతవరకు ప్రయోజనమేమీ పొందలేదని యీ సంవత్సరమే దానిలోకి నీరు వచ్చిందని చెప్పారు. ప్రాజెక్టులకన్నా నూతులు వ్యవసాయ భూములకు యెంతో ప్రయోజనకారిగా వుండగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేస్తూ అనావృష్టికి గురిఅయ్యే యీ జిల్లాలోని ప్రతిరైతుకు ఒకబావి త్రవ్వించుకోవడానికి ప్రభుత్వము సహాయము చేయగలదన్నారాయన.

రాష్ట్రమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు దేశములో పర్వుడ్డ అంతర్జాతీయ పరిస్థితులను ప్రస్తావించి వీటిదృష్ట్యా దేశరక్షణకయి జరుగుచున్న కృషికి చేయూత యివ్వవలసిన దని రక్షణనిధికి విరివిగా భూరి విరాళాలు యివ్వడానికి ముందుకు రావలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. క్రమశిక్షణ దేశభక్తి అలవర్చుకొని తద్వారా ఉత్తమ పౌరులుగా రూపొందుటకయి కృషి చేయ వలసిందని విద్యార్థుల నుద్బోధించారాయన. స్కూలుభవనము శంకుస్థాపనకు ఉపయోగించబడ్డ శాసిని వేలముచేయగా అది రూ- 116లకు అమ్ముడు పోయినది. ఈ మొత్తము రక్షణనిధికి జమకట్టబడినది. హైస్కూలు హెడ్మాస్టర్ వందన సమర్పణ చేశారు.

వెండి బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెంబర్ - 4890

హైదరాబాద్, జనవరి 2

బంగారము	108-00
ఆర్నోక్ చిప్	108 25
నగలు	82-00
వెండి [1.కిలో]	206-00
చిల్లర 10 సరుకులు	2-12

మీ గృహమును మరియు

కార్యాలయమును కొయర్



చాపలు, తివాసీలు కంబళ్లతో అలంకరించండి

కొయర్‌బోర్డ్

షో రూమ్ & సేల్స్ డిపోలు

5, స్టేడియం హౌస్, చర్చ్‌గేట్, బొంబాయి.

16-ఎ, అసఫ్ అలీ రోడ్, న్యూఢిల్లీ-1, ఫోన్: 26988

1/155, మౌంట్ రోడ్, మద్రాసు-2, ఫోన్: 85787

1వ్రస, మహాత్మా గాంధీ రోడ్, బెంగుళూరు-1, ఫోన్: 70216

22, లాడన్ స్ట్రీట్ (పార్క్ స్ట్రీట్ ప్రవేశం) కలకత్తా-16, ఫోన్: 44-5287

అధికారిక డీలర్స్:

ది కొచ్చిన్ సెంట్రల్ కో-ఆపరేటివ్ కొయర్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, నం. 423, 16/17, సెంట్రల్ అవెన్యూ, గాంధీనగర్, నాగపూర్-2.

ది హైదరాబాద్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్రదింగ్ సొసైటీ లిమిటెడ్ 5-8-653, స్టేషన్ రోడ్, హైదరాబాద్.

ది కొచ్చిన్ సెంట్రల్ కో-ఆపరేటివ్ హండిక్రాఫ్ట్స్ సొసైటీ లిమిటెడ్, నం. 11,231, గ్రాండ్ దర్బార్‌హాల్ రోడ్, ఎర్నాకులం.

మెనర్స్: శ్రీ రామ కార్పొరేషన్, ఏలూరు రోడ్, విజయవాడ-2

మెనర్స్: ఎస్. కోదర్, ఎం.డి. నం. 7, బ్రిడాంద్రం.

కొయర్ బోర్డ్

(భారత ప్రభుత్వం) ఎర్నాకులం

సెంట్రల్ రైల్వే

నోటీసు

కారణాధ్యక్షునితరఫున భారత రైల్వేచట్టం 65-66 సెక్షన్ల అనుసరించి సికింద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో పడిఉండిన క్లెయిముచేయబడని-ఎవరికీచెందని సామగ్రి సికింద్రాబాద్ అన్‌క్లెయిమ్డ్ గుడ్స్ ఆఫీసు నోటీసు బోర్డుమీద ప్రదర్శించబడిన జాబితాప్రకారం 1968 జనవరి 20 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పబ్లిక్ వేలం ద్వారా అమ్మబడును. సరుకుల సరైన వర్ణన, సాంద్యం, సంఖ్య మున్నగు విషయాలపై పాలకశాఖకు ఎట్టిబాధ్యతలేదు. ఏ వస్తువులనైనా వేలంనుండి ఉపసంహరించేహక్కు ఉంటుంది. వేలానికి గల వస్తువులను 1968 జనవరి 19వ తేదీ శనివారం ఉదయం 11నుండి 1 గంటవరకు తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 వరకూ పరిశీలించుకోవచ్చును.

హెవీఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్

(భారతప్రభుత్వ నిర్వహణలో)

హెవీవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్, హైదరాబాద్-దక్కన్

టెండర్ నోటీసు నెం: 28

హైదరాబాద్- (దక్కన్) సమీపమున రామచంద్రాపురం వద్ద గల హెవీవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంటుకు సంబంధించిన దిగువ పనులకొఱకు భారతప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ రైల్వేలు, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసులలో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి ప్రొఫెషనల్ ఇంజనీర్ చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు (మార్చుటకు వీలులేనివి) ప్రొఫెషనల్ ఇంజనీర్ బి-1-174 ఫతేమైదాన్ రోడ్ హైదరాబాద్-4 నుండి దిగువ నుదాహరించినప్రైకము నగదు లేక బ్యాంకర్లద్వారా చెల్లించి పొందవచ్చును. యీ ప్రైకం ఎట్టిపరిస్థితులలోను వాపసుయివ్వబడదు. టెండరు డాక్యుమెంట్లు 5-1-1968నుండి 10-1-1968వరకు పనివేళలలో అమ్మబడును. టెండర్లు 14-1-1968 సా॥ 15-0 గం॥ లోపున ప్రొఫెషనల్ ఇంజనీర్ చే స్వీకరించబడును. టెండర్లు ప్రొఫెషనల్ ఇంజనీర్ కార్యాలయంలో అదే రోజు సా॥ 15-05 గం. తెరువబడును.

పని పేరు	అంచనా ప్రైకం	డిపాజిట్ ప్రైకం	పూర్తిచేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు
హైదరాబాద్ సమీపమున రామచంద్రాపురం, హెవీ వర్క్ ఎక్విప్ మెంట్ ప్లాంట్ ట్రయినీస్ వర్కుషాపుకు ఫర్నిచర్ సరఫరా.	రు. 83,500/-	రు. 815/-	2 నెలలు	రు. 5/-

(సం) ఎన్. రామారావు

ప్రొఫెషనల్ ఇంజనీర్.

16 వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

(తెలుగు)

దర్శకుడు: వి. మధుసూదనరావు

సంగీతం: ఘంటసాల

కమల్- హైదరాబాద్

సెలెక్టు- కోఠీ

ఆటలు: 2-00, 7-30, 10-45.

—ఈస్టిండియా రిలీజ్.

వేలం ప్రకటన

హైదరాబాద్, కైరతాబాద్ పి.డబ్ల్యు.డి. సెంట్రల్ స్టోర్స్‌వద్ద 5-1-1968 ఉ: 9-0 గం. పెద్ద మొత్తములోగల మోటార్ పార్టులు మరియు ఆటోస్క్రాప్ మరియు సైఫాబాద్ పేవన్ థియేటర్ వద్ద 7-1-1968 ఉ: 11-0 గం. పడగొట్టబడిన భవనముల సామగ్రుల వేలం వేయబడును.

ఇతర వివరములకు సంప్రదించండి: మోడరన్ గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్: మాలకుంటరోడ్ - హైదరాబాద్. ఫోన్: 6887.

4 వ సంయుక్త వారం!

విజయగోపాల్ వారి:

చిట్టితమ్ముడు

దర్శకత్వం: తిలక్

సంగీతం: పెండ్యాల.

శా: శాంతారావు, రాజబాబు, రమణారెడ్డి, రాజసులోచన, సూర్యకాంతం.

గెస్టఆర్టిస్టులు: అగ్గయ్య, దేవిక.

దిల్‌షాద్ మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 7-30 మరియు 10-30.

2వ వారం! మార్కండేయ- వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

ప్రేక్షకుల కోర్కెపై

రేపు సా॥ 2-00 గం. విడుదల

రాజశ్రీ ప్రొడక్షన్స్:

శభాష్‌రాజు

శా: నాగేశ్వరరావు, రాజసులోచన, శాంతారావు, దేవిక, రేలంగి, గిరిజ.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2-00, 7-30, 10-30

మళ్ళీ రేపటినుండి

మధ్యాహ్నం 2 గం. గొప్ప ప్రారంభం

ప్రయోజనాత్మకమైన కథ, హాయిగొల్పే సంగీతం మీరు పదే పదే చూడగోరే చిత్రం.

విజయకోట వీరుడు

(తెలుగు)

తారాగణము:- జెమినిగణేశన్, పద్మిని.

కమల్ టాకీస్- (చాదర్‌ఘాట్, హైదరాబాద్)

ఆటల వేళలు: 2-00, 7-30, 10-45.

రేపు సా॥ 12-15 నుండి కృష్ణాలో విడుదల

ఫిలిమ్స్ అండ్ ఫిలిమ్స్ సమర్పించు:

"బిజ్లీ చంకె జమున పార్"

శా: నిరూపరాయ్, రైరాజ్, వాసాపాల్కర్, ధుమల్, శ్రీ భగవాన్, శ్రీ బాబ్లు.

దర్శకత్వం: జస్వంత్ ఝవేరి

సంగీతం: ఎస్. ఎన్. త్రిపాఠి

కృష్ణా హైదరాబాద్ శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-0, 7-30, 10-00 గం॥

తాజ్ మహల్ మల్లేపల్లి శుక్ర, శని, ఆది 3 ఆటలు: సా॥ 3-0, 7-30, 10-30.

—మహేశ్వరి విడుదల

Edited printed and pblished by N. Nrothm Red M. A for theGolkonda Publi cation Ltd dy at Golkonda Printing Press Hyderabad (A. P.)